


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 251, పేజీలు - 08

శుక్రవారం, జనవరి 24, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## పెట్టుబడుల్లో తెలంగాణ రైజింగ్

### - సమీకరణల్లో కొత్త రికార్డు

- 16 కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు
- రాష్టానికి రానున్న పెట్టుబడుల విలువ రూ. 1.79 లక్షల కోట్లు
- గత ఏడాది కంటే మూడు రెట్లు పెరిగిన పెట్టుబడులు

మీడియా గురువారం ఉదయం నుంచి ఇవే లెక్కలు చెబుతోంది.

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దావోస్ లో తెలంగాణకు 16 ప్రముఖ సంస్థలు, 1,64, 050 కోట్ల పెట్టుబడులు (1.79 లక్షల కోట్లు అని కాంగ్రెస్ చెబుతోంది) 47,550 ఉద్యోగాలు పరోక్షంగా అంతకుమించి తెలంగాణ రైజింగ్ అనే నినాదాన్ని నిజం చేసి చూపించాం పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాదును నెలకొల్పాం కాంగ్రెస్ సోషల్

**తెలంగాణ సీఎంవో చెబుతున్న వివరాల ప్రకారం..**

**- సన్ పెట్రో కెమికల్స్**

సన్ పెట్రో కెమికల్స్ అనే సంస్థ 45,500 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమైంది. ఈ కంపెనీ భారీపంప్డ్ స్టోరేజీ విభాగంలో కార్యకలాపాలు సాగిస్తుంది. జల విద్యుత్, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. నాగర్ కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు ఏర్పాటు చేయనుంది 3400 మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ హైడ్రో విద్యుత్ ను ఉత్పత్తి చేస్తుంది. 5,440 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తుంది.

**అమెజాన్**

అమెజాన్ కంపెనీ వెబ్ సర్వీసెస్ విభాగంలో పెట్టుబడులు పెట్టనుంది. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్ విభాగంలో 60 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనుంది.

**కంట్రోల్ ఎస్**

కంట్రోల్ ఎస్ అనే సంస్థ అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనుంది. 400 మెగాబట్ల సామర్థ్యంతో డాటా సెంటర్ నిర్మించనుంది. ఇందులో భాగంగా 10 వేల కోట్లు పెట్టుబడి పెడుతుంది. దీని ద్వారా 3,600 మందికి ఉపాధి లభిస్తుంది.

**జెఎస్డబ్ల్యూ**

జెఎస్డబ్ల్యూ సంస్థ మానవ రహిత ఏరియల్ సిస్టం తయారీ యూనిట్ నెలకొల్పనుంది. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్పత్తులను తయారు చేస్తుంది ఈ ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధిలో కీ రోల్ ప్లే చేస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ కంపెనీ 800 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. 200 మందికి ఉద్యోగాలు అందిస్తుంది.

**స్కై రూట్**

స్కై రూట్ ఏరో స్పేస్ అనే సంస్థ తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ లను తయారు చేయనుంది. ఇంటిగ్రేషన్, టెస్టింగ్ యూనిట్ కోసం 500 కోట్లు పెట్టుబడులు

2లో..

## రూటు మార్చిన మోదీ

### - టార్గెట్ ఫిక్స్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు కౌంట్ డౌన్ కొనసాగుతోంది. వచ్చే నెల 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సారి ఎన్నికల్లో త్రిముఖ పోటీ కనిపిస్తోంది. మూడు పార్టీలు ఇప్పటికే ఓటర్ల ను ఆకట్టుకోవటానికి భారీగా హామీలు గుప్పించాయి. మేనిఫెస్టోలు విడుదల చేసాయి. ఇక, బీజేపీ ఢిల్లీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ప్రధాని మోదీ ఢిల్లీలో ప్రచారానికి సిద్దం అవుతున్నారు. బీజేపీకి చెందిన ముఖ్య నాయకత్వం ఢిల్లీలో మోహరిస్తోంది. కొత్త వ్యూహాలతో కేజ్రీవాల్ టార్గెట్ గా బీజేపీ ప్రణాళికలు అమలు చేస్తోంది.

**- ప్రతిష్ఠాత్మక పోరు**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కీలక దశకు చేరింది. బీజేపీ, ఆప్, కాంగ్రెస్ మధ్య ఇక్కడ త్రిముఖ పోటీ కొనసాగుతోంది. కేజ్రీవాల్ ముందుగానే ఎన్నికల బరిలోకి దిగారు. బీజేపీ లక్ష్యంగా ఆప్ వ్యూహాలు అమలు చేస్తోంది. మహిళలు, యువత, మధ్య తరగతి ఓటర్లను దక్కించుకోవటమే లక్ష్యంగా కేజ్రీవాల్ హామీలు ఇస్తున్నారు. దీనికి కౌంటర్ గా బీజేపీ, కాంగ్రెస్ సైతం తమ హామీలను ప్రకటించాయి.

2లో..

## వచ్చే నెల నుంచి పెరగనున్న ఎండ తీవ్రత

### - వెల్లడించిన వాతావరణ శాఖ



## ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యే ఛాన్స్ ఉంది. 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీజీగా బాధ్యతలు నిర్వరిస్తుస్తున్నారు. ప్రస్తుత డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో హరీష్ గుప్తాను తదుపరి పోలీస్ బాస్‌గా నియమించనున్నట్లు తెలుస్తోంది. తిరుమలరావు ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత ఆయన్ను ఆ పోస్టులో కొనసాగించే అవకాశం ఉంది. కాగా, సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ కుమార్ గుప్తాను ఏపీ డీజీపీగా ఎన్నికల సంఘం నియమించింది. దీంతొ కొన్ని రోజుల పాటు ఆయన ఆ పోస్టులో కొనసాగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆయన పదవీ విరమణ చేశాక సీనియారిటీ జాబితాలో 1991వ బ్యాచ్‌కు చెందిన అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ మొదటి స్థానంలో ఉంటారు. హరీష్ గుప్తా రెండో స్థానంలో ఉన్నారు.

## ఎంవోయూలు చేసుకోకుండానే దావోస్ టూర్ ముగింపు

### - చంద్రబాబు, లోకేష్ వ్యూహం మార్చారా.?

- ప్రపంచ వేదికపై 'ఏపీ బ్రాండ్' ఇమేజ్
- ప్రభుత్వ పాలసీలు, అవకాశాలు, ఆలోచనలను వివరించి దిగ్గజ సంస్థలకు ఆహ్వానం
- ముఖాముఖి భేటీలు, సదస్సులు, చర్చలతో ఎపిని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు
- మార్స్క్ నుంచి మైక్రోసాఫ్ట్ ప్రపంచ స్థాయి సంస్థలు, సీఈవోలతో చర్చలు
- నెట్వర్క్ విస్తరణ, బ్రాండ్ ప్రమోషన్ లో సక్సెస్
- ముగిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పర్యటన



**అమరావతి (ప్రశ్న న్యూస్)** దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వం గత రికార్డులను అధిగమించి లక్షన్నర కోట్లకుపైగా పెట్టుబడులు సాధించామని ప్రకటించుకుంది. రికార్డులు బద్దలయ్యాయని సంచలనం సృష్టించామని చెప్పుకున్నారు. అయితే పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రం ఒక్క ఎంవోయూ

2లో..

## సీఎంకు బహిరంగ లేఖ

- బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఇంకెంత కాలయాపన చేస్తారని ప్రశ్న
- రిజర్వేషన్లను పెంచుతామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా హామీ ఇచ్చిందన్న కవిత
- రాష్ట్ర ప్రభుత్వం వైఖరితో బీసీలకు అన్యాయం జరుగుతోందన్న ఎమ్మెల్సీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ రాశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఇంకెంతకాలం తాత్సారం చేస్తారని కవిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కులగణన పూర్తి చేసి రిజర్వేషన్లను పెంచుతామని కామారెడ్డి

2లో..

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్

- దరఖాస్తులకు మరో చాన్స్
- 10.71 లక్షల దరఖాస్తులు వచ్చాయన్న గృహనిర్మాణ శాఖ అధికారులు
- 7.50 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్లు వెల్లడి




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జీహెచ్ఎంసీ పరిధిలో 10 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 10.71 లక్షల దరఖాస్తులు వచ్చాయని గృహనిర్మాణ శాఖ అధికారులు తెలిపారు. ఈరోజు వరకు 7.50 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తయిందని, వారం రోజుల్లో మిగిలిన దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని వెల్లడించారు. సర్వే పూర్తయ్యాక జీహెచ్ఎంసీలో వార్డు సభలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. 2,249 మంది సిబ్బంది

2లో..

## హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ విస్తరణ

### - కొత్తగా 17 వేల ఐటీ ఉద్యోగాలు, అమెజాన్ భారీ పెట్టుబడులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌ను విస్తరించనుంది. పోచారంలో ఉన్న ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో అదనంగా 17 వేల ఉద్యోగాలు కల్పించనున్నట్లు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందుకు అనుగుణంగా అక్కడున్న సదుపాయాలు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ఇన్ఫోసిస్ సీఎఫ్ఓ జయేష్ సంగ్రాజ్‌తో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. అనంతరం ప్రకటన విడుదల చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా ఫస్ట్ ఫేజ్‌లో ఇన్ఫోసిస్ సంస్థ రూ.750 కోట్ల పెట్టుబడితో కొత్త ఐటీ భవనాల నిర్మాణం చేపడుతుంది. వచ్చే రెండు, మూడేళ్లలో ఈ నిర్మాణం పూర్తవుతుంది.

2లో..

## జిల్లాల పర్యటన వేళ జగన్ కీలక నిర్ణయం


### - జిల్లా కమిటీలు, నియోజకవర్గాల సమన్వయ కర్తల నియామకంపై దృష్టి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెలాఖరు నుంచి జగన్ కార్యకర్తలతో సమావేశాలకు నిర్ణయించారు. ఇందు కోసం వారంలో మూడు రోజులు పార్లమెంటరీ నియోజకవర్గా ల వారీగా సమావేశం అవ్వనున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించి షెడ్యూల్ పైన కసరత్తు జరుగుతోంది. ఇదే సమయంలో జిల్లా కమిటీలు నియోజకవర్గాల సమన్వయ కర్తల నియామకం పూర్తి చేయాలని డిసైడ్ అయ్యారు. కూటమి ప్రభుత్వం పైన పోరుబాట ప్రారంభించిన జగన్ ఇక, రాష్ట్ర స్థాయి పోరాటాల దిశగా కసరత్తు చేస్తున్నారు. మాజీ సీఎం జగన్ ఇక జనంలోకి రావాలని నిర్ణయించారు. ఇందు కోసం ఈ నెల నాలుగో వారం నుంచి ముందుగా పార్లమెంటరీ జిల్లాల వారీగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో కేడర్ తో మమేకం కావాలని డిసైడ్ అయ్యారు. ఇక కార్యకర్తలకు తొలి ప్రాధాన్యత ఉంటుందని ఇప్పటికే జగన్ స్పష్టం చేసారు. ప్రస్తుతం జగన్ జిల్లాల పర్యటనల పైన షెడ్యూల్ సిద్దం చేస్తున్నారు. ముందుగా సీమ జిల్లాల నుంచే ఈ పర్యటనలు ప్రారంభించాలని

2లో..

## కుంభమేళాలో 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు



### - మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల భక్తుల పుణ్యస్నాలు
### - కుంభమేళాకు 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా

**ప్రయాగ్ రాజ్ (ప్రశ్న న్యూస్)** ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతోన్న కుంభమేళాలో ఇప్పటి వరకు 10 కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకకు దేశవిదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. ఈ మేరకు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పుణ్యస్నానాలపై ప్రభుత్వం ప్రకటనను విడుదల చేసింది. గురువారం రోజున మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు తెలిపింది. మకర సంక్రాంతి

2లో..

# పెట్టుబడుల్లో తెలంగాణ రైజింగ్

పెట్టనుంది.

### మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్

మేఘా(మెయిల్) కంపెనీ మూడు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. 2,160 మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్టును నిర్మించనుంది. అనంతగిరిలో వరల్డ్ క్లాసు లగ్జరీ వెల్నెస్ రిసార్టును నిర్మించనుంది 15వేల కోట్ల పెట్టుబడులను పెట్టడం ద్వారా 5,250 మందికి ఉపాధి కల్పిస్తుంది.

### హెచ్‌సీఎల్

హెచ్‌సీఎల్ కంపెనీ హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. దీనిద్వారా 5000 మందికి ఉపాధి లభిస్తుంది.

### విప్రో కంపెనీ

విప్రో కంపెనీ గోపనపల్లి క్యాంపస్ లో కొత్త ఐటీ సెంటర్ ఏర్పాటు చేస్తుంది. దీని ద్వారా 5,000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

### ఇన్ఫోసిస్ కంపెనీ

ఇన్ఫోసిస్ పోచారంలో క్యాంపస్ ను విస్తరించనుంది. 750 కోట్లు పెట్టుబడులు పెడుతుంది. దీని ద్వారా 17,000 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది.

### యూనిలీవర్ కంపెనీ

కామారెడ్డి జిల్లాలో యూనిలీవర్ కంపెనీ పామాయిల్ ఫ్యాక్టరీ రిఫైనింగ్ యూనిట్ ను ఏర్పాటు చేస్తుంది. బాటిల్ క్యాప్ లను ఉత్పత్తి చేస్తుంది. ఈ కొత్త తయారీ యూనిట్ ద్వారా 1000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

### టిల్మాన్ గ్లోబల్ హెూల్డింగ్స్

టిల్మాన్ గ్లోబల్ హెూల్డింగ్స్, ఈ కంపెనీ హైదరాబాదులో అత్యధిక డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తుంది. మూడువేల మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ను నిర్మిస్తుంది. 15వేల కోట్లను దశలవారీగా పెట్టుబడులుగా పెడుతుంది, వేలాది మందికి ఈ కంపెనీ ఉద్యోగాలు ఇస్తుంది.

### ఉర్సా క్లస్టర్స్

ఈ కంపెనీ అమెరికన్ చెందింది. ఇది అత్యాధునిక ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్ ను ఏర్పాటు చేయనుంది. 5000 కోట్లను పెట్టుబడులుగా పెడుతుంది..

### బ్లాక్ స్టోన్

ఈ కంపెనీ ప్రపంచ అగ్రగామి సంస్థగా ఉంది. ఇది 150 మెగా వాట్ల డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనుంది 4,500 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ కంపెనీ వేలాది మందికి ఉపాధి కల్పిస్తుంది.

### అక్షత్ గ్రీన్ టెక్

ఈ కంపెనీ అత్యధిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారు చేస్తుంది. దీనికోసం 7000 కోట్లను పెట్టుబడులుగా పెడుతోంది.

### ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్

ఈ కంపెనీ ఆరోగ్య సంరక్షణలో పేరుపొందింది. ఇది 800 మందికి ఉద్యోగాలు అందించేలాగా హైదరాబాదులో కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తోంది.

### సుహానా మసాలా

సంగారెడ్డిలో ప్రస్తుతం సుహాన ప్లాంట్ ఉంది. దీని పక్కనే ఎక్స్ లెన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయనుంది.

### మరీ ఏపీలో..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఐటీ కార్యదర్శి జయేష్ రంజన్ వెళ్లినట్టుగానే చంద్రబాబు, నారా లోకేష్, ఇతర అధికారులు దావోస్ వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ కో కంపెనీతో ఒప్పందం మినహా మిగతా కంపెనీలతో ఎం ఓ యు లు, పెట్టుబడులు కుదుర్చుకున్నట్టు కనిపిస్తోంది. ఒకవేళ ఈ ప్రశ్నను గనుక టిడిపి లేదా దాని అనుకూల మీడియాను వేస్తే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులు కేవలం కనెక్టింగ్ ప్లాట్ ఫారం లాగానే ఉపయోగపడతాయి. అంతే తప్ప అక్కడే అన్ని కుదిరిపోవాలని లేదు. గతంలో మాత్రం దావోస్ విజయాలంటూ టిడిపి అనుకూల మీడియా ఊదరగొట్టింది. మరి ఇప్పుడు పెట్టుబడులు రాకపోవడానికి జగన్ నీచ విధానాలు నికృష్ట పరిపాలనే కారణమని ఆర్లెడీ మొదలుపెట్టారు. లోకేష్ ఆర్లెడీ అదే తిరుగా మాట్లాడుతున్నాడు. అధికారంలోకి జగన్ మరోసారి రాడని చెబితే తప్ప కార్పొరేటర్లు పెట్టుబడులు పెట్టరని అంటున్నాడు కనీసం ప్రచారం కోసమేనా చంద్రబాబు నాలుగు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెబితే మీడియా ఎలాగూ డబ్బాలు కొడుతుంది కదా.

### ఇంకా ప్రచారం మొదలుపెట్టలేదా..

తెలంగాణ ను కెసిఆర్ మస్తు అభివృద్ధి చేశాడు, అందువల్లే ఈ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయి. కోట్లకు కోట్లను కార్పొరేటర్లు కుమ్మరిస్తున్నారని గులాబీ నాయకులు. గులాబీ అనుకూల మీడియా ఇంకా ప్రచారం మొదలుపెట్టలేదనుకుంటా మరి.

# హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ విస్తరణ

ఈ కొత్త సెంటర్ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ఐటీ పర్యావరణ వ్యవస్థకు గణనీయంగా దోహదపడుతుంది. దేశంలో ప్రముఖ ఐటీ గమ్యస్థానంగా తెలంగాణ ప్రతిష్టను మరింత పెంచుతుంది.

ఇప్పటికే ఇన్ఫోసిస్ హైదరాబాద్‌లో దాదాపు 35,000 మంది ఉద్యోగులున్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవటం కొత్త ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని, ఇప్పుడున్న ఐటీ సమూహాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉమ్మడి దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని జయేష్ సంగ్రాజ్ అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేసే లక్ష్యంతో అన్ని రంగాల్లో ప్రముఖ సంస్థలు, పారిశ్రామిక దిగ్గజాలకు ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

### - అమెజాన్ భారీ పెట్టుబడులు

అటు, తెలంగాణలో భారీ పెట్టుబడికి దిగ్గజ సంస్థ అమెజాన్ ముందుకొచ్చింది. దావోస్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైకేల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రూ.60 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు ఒప్పందం రాష్ట్ర ప్రభుత్వంతో జరగ్గా.. రాష్ట్రంలో డేటా సెంటర్లను సంస్థ విస్తరించనుంది. వీటికి అవసరమైన భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది.

### - పెట్టుబడుల సమీకరణలో సరికొత్త రికార్డు

దావోస్‌లో పెట్టుబడుల సమీకరణలో తెలంగాణ సరికొత్త రికార్డులు నెలకొల్పింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర చరిత్రలో భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో ఇప్పటికే రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించింది. గతేడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అప్పటితో పోలిస్తే ఈసారి మూడింతలకు మించిన పెట్టుబడులు రావటం విశేషం.

సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది. దీంతో పాటు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. అన్ని రంగాలకు అనుకూలమైన వాతావరణమున్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ పెట్టుబడుల గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది.

ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది. దేశ విదేశాలకు చెందిన పేరొందిన 10 ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీ పెట్టుబడులను సాధించింది. దావోస్‌లో వరుసగా మూడు రోజుల పాటు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో దాదాపు 46 వేల మంది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి.

# రూటు మార్చిన మోదీ

ఢిల్లీ ఓటర్లలో సగానికి పైగా ఉన్న మహిళల కోసం మూడు పార్టీలు పోటీ పడి హామీలను కురిపిస్తున్నాయి. అదే విధంగా వరుసగా హర్యానా, మహారాష్ట్రలో గెలిచిన బీజేపీ ఇప్పుడు ఢిల్లీ పైన గురి పెట్టింది.

### - మోదీ ప్రచార షెడ్యూల్

ఈ నెలఖరు నుంచి ప్రధాని మోదీతో పాటుగా బీజేపీ అగ్ర నాయకత్వం ఢిల్లీలో మోహరించనుంది. ఇందు కోసం ప్రధాని మోదీ షెడ్యూల్ దాదాపు ఖరారైంది. ప్రధానితో పాటుగా అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం కోసం రానున్నారు. ప్రధాని మోదీ ఈ నెల 29, 31, ఫిబ్రవరి 2న ఢిల్లీలో ఎన్నికల సభల్లో పాల్గొంటారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. అటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ 15 ఎన్నికల సభల్లో ప్రసంగించేలా షెడ్యూల్ సిద్దం చేసారు. అదే విధంగా అమిత్ షా, నడ్డా సైతం ఎంపిక చేసిన ప్రాంతాల్లో జరిగే ఎన్నికల ప్రచారం.. సభల్లో పాల్గొంటారని బీజేపీ నేతలు వెల్లడించారు.

### - హెూరెత్తుతున్న ప్రచారం

బీజేపీని టార్గెట్ చేస్తూ కేజ్రీవాల్ ప్రచారం చేస్తున్న వేళ ప్రధాని మోదీ కొత్త వ్యూహంతో ఢిల్లీ ప్రచార బరిలోకి దిగుతున్నారు. ఇప్పటికే ఢిల్లీలో గెలుపు తమదేనని మోదీ ధీమా వ్యక్తం చేసారు. కాగా, ఫిబ్రవరి 1న కేంద్రం ప్రవేశ పెట్టే బడ్జెట్ సైతం ఈ ఎన్నికల పైన ప్రభావం చూపనుంది. ఈ బడ్జెట్ వేళ ఆప్ ఇప్పటికే కేంద్రం ముందు ఏడు డిమాండ్లను ఉంచింది. ప్రధాని మోదీ ప్రచారంతో ఢిల్లీ ఎన్నికల పోరు కొత్త టర్న్ తీసుకునే అవకాశం కనిపిస్తోంది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ కు నిర్ణయించారు. దీంతో, ఢిల్లీ ఎన్నికల వేళ వచ్చే వారం రాజకీయంగా కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది.

# వచ్చే నెల నుంచి పెరగనున్న ఎండ తీవ్రత

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఫిబ్రవరి నెల నుంచి ఎండలు మండిపోతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతానికి రాష్ట్రంలో రాగల మూడు, నాలుగు రోజుల పాటు పొగమంచు ప్రభావం అధికంగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ సంచాలకులు డాక్టర్ నాగరత్న తెలిపారు. తూర్పు, ఈశాన్య జిల్లాలతో పాటు హైదరాబాద్ పరిసర జిల్లాల్లో పొగమంచు కురుస్తుందని వాతావరణ శాఖ సంచాలకురాలు వెల్లడించారు. తూర్పు, ఆగ్నేయ గాలుల వల్ల పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని వివరించారు. ఇక, ఫిబ్రవరి 15 వరకు వాతావరణంలో భిన్న పరిస్థితులు నెలకొంటాయని నాగరత్న చెప్పారు. ఒక్కొక్కప్పుడు చల్లగాలులు, మరొక్కప్పుడు వేడిగాలులు వీస్తాయని, ఫిబ్రవరి 15 తర్వాత వేడి తీవ్రత పెరుగుతుందంటున్న వాతావరణ శాఖ సంచాలకులు డాక్టర్ నాగరత్న ఓ మీడియా ఛానల్ తో మాట్లాడుతూ వెల్లడించారు.తెలంగాణలో వచ్చే మూడు, నాలుగు రోజులు పొగమంచు ఎక్కువగా ఉంటుంది. తెల్లవారుజామున చలిగా ఉంటుంది. తూర్పు, ఆగ్నేయ గాలుల వల్ల పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఫిబ్రవరి 15 వరకు వాతావరణంలో భిన్న పరిస్థితులు నెలకొంటాయి. ఆ తర్వాత ఎండల తీవ్రత పెరగనుందని వాతావరణ శాఖ సంచాలకులు డాక్టర్ నాగరత్న తెలిపారు. దీంతో ఈ ఏడాది వేసవి కాలంలో ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు, వడగాలులు కూడా వీయనున్నాయి. ఈ క్రమంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచిస్తోంది.

# జిల్లాల పర్యటన వేళ జగన్ కీలక నిర్ణయం

నిర్ణయించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి చివర వారం.. మార్చిలో నిర్వహించే అవకాశాన్ని ఈ షెడ్యూల్ ఖరారు వేళ చర్చకు వచ్చింది. షెడ్యూల్ ఫిక్స్ చేయటం పై జగన్ సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఇక, వరుసగా అన్ని నియోజకవర్గాల్లో కేడర్ తో సమావేశాలు ముగిసే లోగా అన్ని జిల్లాలు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ క్షేత్ర స్థాయి నియామకాలను పూర్తి చేయనున్నారు. ఇందు కోసం జిల్లాల పర్యటన సమయంలోనే నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇప్పటికే పలు జిల్లాలకు కొత్త అధ్యక్షలను నియోజకవర్గాలకు సమన్వయ కర్తలను నియమించారు. ప్రభుత్వం పైన మూడు అంశాల్లో పోరుబాట ప్రారంభించిన వైసీపీ విద్యార్థుల ఫీజు రీయంబర్స్ మెంట్ పైన పోరుబాట కు నిర్ణయించారు. తొలుత జనవరి 3న నిర్వహించాలని భావించగా ఈ నెల29వ తేదీకి వాయిదా వేసారు. ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని మరోసారి వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులకు పెండింగ్ బకాయిలు విడుదల చేయాలనే డిమాండ్ తో విద్యార్థులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లి వినతి పత్రం ఇచ్చేలా ఈ పోరుబాట కార్యక్రమం ఖరారు చేసారు. ఇక, ప్రతీ బుధ, గురువారం జిల్లాల్లో ప్రతీ పార్లమెంట్ లోని ఏడు నియోజకవర్గాలకు చెందిన పార్టీ నేతలు కేడర్ తో సమావేశానికి వీలుగా ముందుగా రెండు జిల్లాల షెడ్యూల్ విడుదల పై కసరత్తు జరుగుతోంది. జగన్ ఎన్నికల్లో ఓటమి తరువాత ప్రకటించిన తొలి నిరసన కార్యక్రమం కావటంతో రాజకీయంగా ఆసక్తి కరంగా మారుతోంది.

# కుంభమేళాలో 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు

రోజు దాదాపు 3.5 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని, 1.7 కోట్ల మంది పౌష్ పౌర్ణిమ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపింది. పండుగల వేళల్లో భక్తులు భారీగా తరలి వస్తుండటంతో పుణ్యస్నానాలు ఆచరించే ప్రదేశంలో భక్తుల సంఖ్యపై ప్రభుత్వం పరిమితులు విధించింది. మిగిలిన రోజుల్లో ఎలాంటి ఆంక్షలు అమల్లో ఉండవని వెల్లడించింది. కుంభమేళాకు ఈసారి 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటి వరకు 10 కోట్లకు పైగా భక్తులు వచ్చారు. జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్

దరఖాస్తుల పరిశీలనలో పాల్గొంటున్నట్లు తెలిపారు. సర్వే సిబ్బంది వివరాలను https://indirammaindlu.telangana.gov.in/applicantSearch వెబ్ సైట్‌లో చూడవచ్చని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకోని వారు వార్డు సభల్లో కొత్తగా దరఖాస్తులు ఇవ్వవచ్చని తెలిపారు. మొదటి దశలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ లెక్కన జీహెచ్‌ఎంసీలో 24 నియోజకవర్గాలకు 84 వేల ఇళ్లు వస్తాయని తెలిపారు.

# ఎంవోయూలు చేసుకోకుండానే దావోస్ టూర్ ముగింపు

కూడా చేసుకోలేదు. దావోస్ పర్యటనలో చంద్రబాబు, లోకేష్ కొత్త ఒరవడి సృష్టించారు. గతంలో చంద్రబాబు దావోస్ ఎప్పుడు వెళ్లినా వేలు, లక్షల కోట్ల ఒప్పందాలు అంటూ హడావడి జరిగేది. కానీ ఈ సారి మాత్రం ఎలాంటి ముందస్తు ఒప్పందాలు చేసుకోలేదు. పారిశ్రామికవేత్తలకు ఆంధ్రప్రదేశ్ అనుకూలతల గురించి ప్రజెంటేషన్ ఇవ్వడం. తమ రాష్ట్రానికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని కోరడానికే ప్రాధాన్యం ఇచ్చారు. ఓ రకంగా పూర్తి స్థాయిలో మార్కెటింగ్ మీదనే దృష్టిపెట్టారని అనుకోవచ్చు. బిల్ గేట్స్ వరకూ దావోస్‌కు వచ్చిన దిగ్గజ పారిశ్రామికవేత్తలందర్నీ చంద్రబాబు,లోకేష్ కలిశారు. విస్తృతంగా సెమినార్లలో పాల్గొన్నారు. ఏపీలో ఉన్న అవకాశాల్ని వివరించారు. దావోస్ సదస్సు పూర్తిగా పెట్టుబడిదారులు, ఆ పెట్టుబడులను ఆకర్షించాలనుకునేవారికి మధ్య ఓ వారధి లాంటిది. అనేక దేశాల్లో ఉన్న అవకాశాలను అక్కడ ప్రజెంట్ చేసుకునే అవకాశం ఇక్కడ లభిస్తుంది. అయితే అక్కడ వచ్చే టాప్ ఎగ్జిక్యూటివ్స్ ప్రభుత్వాలకు చెందిన వారితో మాట్లాడి వెంటనే ఒప్పందాలు చేసుకోవడం అనేది అసహజం అనుకోవచ్చు. అప్పటికప్పుడు ఒప్పందాలు చేసుకోవడం అనేది ఉండదు. ముందస్తుగా చర్చలు పూర్తి చేసుకున్న ఒప్పందాలు ఉంటే అక్కడ పత్రాలు మార్చుకుంటారు. ఓ పారిశ్రామిక సంస్థ అయినా ఇలా చంద్రబాబో, లోకేషో మరొకరో అడిగారని ఎంవోయూ చేసుకుంటే అది వాస్తవ రూపంలోకి వచ్చేందుకు అవకాశం చక్కువగా ఉటుంది. అందుకే అలాంటి పెట్టుబడులకు దూరంగా ఉండాలని చంద్రబాబు,లోకేష్ నిర్ణయించుకున్నారు. అందుకే పూర్తిగా ఏపీ గురించే చెప్పడానికే ప్రాదాన్యం ఇచ్చారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని నిర్మయించుకున్న చాలా కంపెనీలు వాటి టాప్ ఎగ్జిక్యూటివ్స్ దావోస్ వచ్చారు. అనకాపల్లిలో స్టీల్ ప్లాంట్ పెట్టాలనుకున్న ఆర్సెలార్ మిట్టల్ యజమాని కూడా దావోస్ వచ్చారు. చంద్రబాబు, లోకేష్ తో సమావేశమయ్యారు. రూ. లక్షన్నర కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వారి ఉన్నాయి. అయితే తమ ప్రతిపాపనలపై మరోసారి చర్చించారు.అయితే ఆ పెట్టుబడుల ప్రకటనలకు దావోస్ సరైన వేదిక కాదని అనుకున్నట్లుగా తెలుస్తోంది. పెట్టుబడుల పూర్తిగా ఏపీలోనే అలాంటి భారీ ప్రకటనలు ఉండాలని అనుకుంటున్నారు. రూపాయి కూడా పెట్టుబడి తేలేదని వైసీపీ నేతలు విమర్శించవచ్చు కానీ ఏపీ ప్రభుత్వం మాత్రం ఓ ట్రెండ్ సెట్ చేయాలిని అనుకుందని భావిస్తున్నారు. అందుకే నారా లోకేష్ త్వరలో ఏపీకి గుడ్ న్యూసులు వస్తాయని హింట్ ఇచ్చారని చెబుతున్నారు.

# సీఎంకు బహిరంగ లేఖ

బీసీ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా అమలు చేయలేదని మండిపడ్డారు. బీసీలకు ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారని, కానీ గత బడ్జెట్‌లో అరకొర కేటాయింపులు చేశారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే కామారెడ్డి డిక్లరేషన్‌ను ఉల్లంఘించారన్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల బీసీ వర్గాల్లో ఏమాత్రం విశ్వాసం లేదని విమర్శించారు. ఈ వైఖరితో రాష్ట్రంలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రధాన హామీ అయిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం అమలు చేయడం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అమలు చేస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో పేర్కొన్నారని తెలిపారు. బీసీ గణనను అశాస్త్రీయంగా నిర్వహించారని, డెడికేటెడ్ కమిషన్ పేరిట కాలయాపన చేసే ఆలోచన కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు అంటే చులకన ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీల పదవీకాలం ముగిసి దాదాపు ఏడాది అవుతోందని, మండల, జిల్లా పరిషత్‌ల పదవీకాలం కూడా ముగిసిందని గుర్తు చేశారు. కానీ రిజర్వేషన్లను పెంచి ఎన్నికలను నిర్వహించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లను 42 శాతం పెంచాల్సిందే అన్నారు.

# తెలంగాణా బి.సి అధ్యాపకుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన డి ఐ ఈ ఓ



**నిజామాబాదు ( ప్రశ్న న్యూస్)** నిజామాబాదు జిల్లా డి ఐ ఈ ఓ ఆఫీస్ ప్రాంగణంలో బుధవారం సాయంత్రం తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర క్యాలెండరు ను నిజామాబాదు జిల్లా డి ఐ ఈ ఓ శ్రీ రవికుమార్ ఆవిష్కరించడం జరిగింది. జిల్లా లోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్రిన్సిపల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిన్నయ్య, ఉపాధ్యక్షులు బుద్దిరాజు, రజియుద్దీన్ అస్లాం పాల్గొన్నారు. తెలంగాణ బీసీ లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విట్టల్,



నిజామాబాదు జిల్లా కమిటీ ఇంచార్జి మండలోజు నర్సింహా స్వామి ,బీసీ లెక్చరర్స్ సభ్యులతో కలిసి తెలంగాణ బిసి అధ్యాపకుల సంఘం రాష్ట్ర నూతన సంవత్సర క్యాలెండర్ స్టిక్కర్ ను డి ఐ ఈ ఓ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి ఐ ఈ ఓ లెక్చరర్స్ కీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విట్టల్, మండలోజు నర్సింహా స్వామి చారి ఆధ్వర్యంలో జిల్లా డి ఐ ఈ ఓ ని సన్మానం చేసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో తెలంగాణ బిసి అధ్యాపకుల సంఘం తరపున బీసీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం కృషి చేయబోతున్నట్లు స్పష్టం చేశారు. ఇందుకోసం ఒక స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. త్వరలోనే తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం యొక్క పూర్తి స్థాయి జిల్లా, డివిజన్, మండల స్థాయి కమిటీల్లో మార్పులు, చేర్పులతో పాటు నూతన కమిటీల నియామకం ఉంటుందన్నారు. కమిటీల నియామక తంతు పూర్తయిన తర్వాత బీసీ ఉద్యోగుల సమస్యలతో పాటు ఇతరత్రా వాటిపై దృష్టి పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విఠల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ఇంచార్జి డా.మండలోజు నరసింహస్వామి ,పుదారి సంతోష్ ,వెంకటేష్ రాములు గంగాధర్, భాస్కర్, ,లక్ష్మీనారాయణ, రాధాకృష్ణ, రీనా, అనిత సంధ్య రాణి, కర్ణే శ్రీనివాస్ ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, సోషల్ వెల్ఫేర్ గురుకులాల మైనారిటీ వెల్ఫేర్ మొదలైన ప్రభుత్వ, ప్రైవేటు, కాంట్రాక్టు ఔట్సోర్సు సిబ్బంది, ఆయా కళాశాలల్లో బోధించే అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ వినతికి స్పందించిన మంత్రి నారా లోకేష్

**అమరావతి :** ముక్కు మీద కణితితో అల్లాడుతున్న చిన్నారికి ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా చికిత్స అందించి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆ చిన్నారికి అండగా నిలిచారు. గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన చిన్నారి అబ్దుల్ గత కొంతకాలంగా ముక్కుమీద కణితితో అల్లాడుతున్నాడు. ఉండవల్లి ప్రజాదర్బార్ ద్వారా మంత్రి లోకేష్ ను కలిసిన చిన్నారి తల్లిదండ్రులు నూర్ అహ్మద్, పఠాన్ అల్లాబి.. తమ కుమారుడి ముక్కు మీద ఉన్న కణితి తొలగించేందుకు ఆపరేషన్ అవసరమని, వైద్య సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి.. చిన్నారి సమస్యను పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా శస్త్రచికిత్స నిర్వహించిన వైద్యులు కణితిని తొలగించారు. మంత్రి నారా లోకేష్ సాయంతో తమ కుమారుడు కోలుకున్నాడని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# బర్త్ డే రోజున కూడా పెట్టుబడుల వేటలోనే మంత్రి లోకేష్

**దావోస్:** రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించి ప్రజాప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేందుకు దాదాపు ఏడాదిపాటు యువగళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి విజయం సాధించిన పోరాట యోధుడు నారా లోకేష్. ఈరోజు ఆయన పుట్టినరోజు. తన బర్త్ డే అన్న విషయాన్ని కూడా పట్టించుకోకుండా దావోస్ లో పెట్టుబడుల వేటలో మునిగిపోయారు. ఈరోజు కూడా ఉదయం నుంచే దావోస్ లో పారిశ్రామికవేత్తలతో భేటీ అవుతూ రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. అధికారం చేజిక్కింది కదా అని ఆడంబరాలకు పోలేదు. 5కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు విరామం లేకుండా పనిచేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం మంత్రి లోకేష్ పడుతున్న తపనను దావోస్ లో ప్రత్యక్షంగా చూస్తున్న ఇతర రాష్ట్రాల ప్రతినిధులు హ్యాట్సాఫ్ యువర్ ఎఫర్ట్స్ అంటూ అభినందనలు చెబుతున్నారు.

# విశాఖలో లోకేష్ జన్మదిన వేడుకలు

**విశాఖపట్నం** మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను... ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు.అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శిబిరాల్లో అభిమానులు రక్తదానం చేశా రు. తర్వాత కేక్ కట్ చేసి లోకేష్ కు శుభాకాంక్షలు తేలిపారు.దీంట్లో బాగంగా విశాఖ వుడా చిల్డ్రన్స్ థియేటర్ లో మెగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు,ఎమ్మెల్యేలు, ఎటీఆం చైర్మన్ ప్రణవ్ గోపాల్ పాల్గోన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. యువగళం పాదయా త్రతో రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందడం ద్వారా పార్టీని అధికా రంలోకి తీసుకువచ్చారన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు.

## సంపాదకీయం

# నక్సల్స్ లేని దిశగా భారత్

అయిదు దశాబ్దాలకుపైగా ప్రభుత్వాలకు కంటిమీద కునుకు లేకుం డా చేసిన మావోయిస్టు ఉద్యమం దేశంలో ఇప్పుడు కనుమరు గు కానుందా? అంటే అవుననే అనిపిస్తోంది. ఒకప్పుడు దేశంలోని చాలా రాష్ట్రాలకు విస్తరించిన ఈ ఉద్యమం ఇప్పుడు కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. దండకారణ్య ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని కార్యకలాపాలు సాగి స్తున్న మావోయిస్టులను తుదముట్టించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం గత రెండు మూడేళ్లుగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.2026 మార్చి చివరినాటికి మావోయిస్టురహిత దేశంగా మార్చడమే తమ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత ఏడాది ప్రకటించిన తర్వాత మావోయిస్టుల ఏరివేత జోరందుకుంది. ఛత్తీస్‌గఢ్-ఒడిషా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. దీనిపై తాజాగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్ లేని భారత్ దిశగా కీలక అడుగని వ్యాఖ్యానించారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నదన్నారు. ఇది నక్సలిజానికి గట్టి ఎదురుబెబ్బ. మన భద్రతా బలగాలకు ఇది గొప్ప విజయం. నక్సల్స్‌లేని భారత్ దిశగా ఇది ఓ కీలక అడుగు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నది. సీఆర్‌పీఎఫ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగమయ్యాయి అని అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్-ఒడిషా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడాలో జనవరి 19 రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ జరగుతున్నది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటివరకు 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారు.తాజాగా రెండు రోజుల క్రితం చత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో కీలక నేతలు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు గుడ్డు ఉన్నట్లు తెలుస్తోంది.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై గతంలో అలిపిరి వద్ద జరిగిన దాడి కేసులో చలపతి ప్రధాన నిందితుడు. చిత్తూరు జిల్లాకు చెందిన ఇతనిపై కోటి రివార్డు ఉండడం గమనార్హం. రెండు రాష్ట్రాల సరిహద్దు జిల్లాలయిన గరియాబంద్, నౌపాడ జిల్లాల అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు తిరుగుతున్నారన్న నిఘావర్గాల సమాచా రం ఆధారంగా చత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా వెయ్యి మందికిపైగా కలిసి మూడు రోజుల పాటు చేపట్టిన ఆపరేషన్‌లో మావోయిస్టులకు చావుదెబ్బ తగిలింది. కొత్త ఏడాది ప్రారంభమయిన 20 రోజుల్లోనే ఇప్పటివరకు 40 మందికి పైగా మావోయిస్ట లు మృతి చెందారు. ఈ నెల 16న బీజాపూర్ జిల్లాలోని కాంకేర్‌లో జరిగి న ఎన్‌కౌంటర్‌లో18 మంది మావోయిస్టులు హతమయ్యారు. రెండు ఎన్‌కౌంటర్లలో పలువురు కీలక నేతలు హతమైనట్లు మావోయిస్టు వర్గాలే అంగీకరించాయి. ఇక గత ఏడాది జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో 219 మం ది నక్సల్స్‌ను భద్రతా దళాలు మట్టుబెట్టాయి.వీరంతా బస్తర్ ప్రాంతంలో హతమైనవారే. ఎన్‌కౌంటర్ల సందర్భంగా భద్రతా దళాలు ఏకే47, ఎస్‌ఎల్‌ఆర్ రైఫిళ్లులాంటి అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు డంప్‌ల ను స్వాధీనం చేసుకున్నాయి. అంతేకాకుండా 800 మందిని అరెస్టు చేయ గా, మరో 802 మంది ఆయుధాలను వదిలిపెట్టి పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. తాజా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా స్పందిస్తూ నక్సల్ ఉద్యమం అవసాన దశలో ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం.అమిత్ షా వ్యాఖ్యలు నిజమేనని కొంతకాలంగా జరుగుతున్న ఘటనలను చూస్తే అర్థమవుతుంది.

నక్సల్స్‌కు ఆయువుపట్టయిన చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వాలు ఏర్పడడంతో కేంద్రం బస్తర్ అటవీ ప్రాంతంలో చేపట్టిన 'ఆపరేషన్ ప్రహార్'కు స్థానిక బలం కూడా తోడయింది. అత్యాధునిక ఆయుధాలు,డ్రోన్లు లాంటి సాంకేతికతతో కేంద్రబలగాలు చేపట్టే గాలింపు చర్యలకు రాష్ట్ర పోలీసు బలగాలు దన్నుగా మారాయి.దీంతో బలగాలు గత కొన్ని నెలలుగా అడవంతా జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టులు ఎదురుపడితే చాలు విగతజీవులుగా మారిపోతున్నారు. వాస్తవానికి గత కొన్ని సంవత్సరాలగా నక్సల్స్ ఉద్యమంలోకి కొత్తగా రిక్రూట్‌మెంట్లు జరగడం లేదు. ఒకప్పుడు యువతను పెద్దగా ఆకర్షించిన ఈ ఉద్యమం ఇప్పుడు ఆ స్థాయిలో వారిని ఆకట్టుకోలేకపోతోంది. మరోవైపు అభివృద్ధి ఫలాలు తెచ్చిన మార్పు ఫలితంగా యువకులు ఎక్కువ మంది చదువులు, ఉద్యోగాలవైపు మొగ్గు చూపుతున్నారు.అంతేకాదు అయిదు దశాబ్దాల ఉద్యమంలో సాధించింది ఏమీ లేదని, వేలాది మంది బందూకులకు బలిగావడం ఒక్కటే మిగిలిందని వారికీ అర్థమవుతోంది. దళంలో ఉన్న కీలక నేతల్లో చాలామంది వయోభారానికి తోడు అనారోగ్యాల బారిన పడ్డంతో జనజీవన స్రవంతిలో కలవడానికి మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా అన్ని సాయుధ పోరాటాలలాగే ఈ ఉద్యమం కూడా రోజురోజుకు చిక్కి శల్యమవుతోంది. కనుమరుగు కావడం ఎంతో దూరంలో లేదనిపిస్తోంది.


# భారత అణుశక్తి పితామహుడు హోమి జహంగీర్ బాబా

**- నేడు ఆయన వర్ధంతి**

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**

హోమీ జహంగీర్ భాభా 1909 అక్టోబరు 30 బొంబాయి లో ఒక సంపన్న పార్సీ కుటుంబంలో జన్మించారు. బాబా భారతీయ కేంద్రక భౌతిక శాస్త్రవేత్త, వ్యవస్థాపక డైరక్టరు, టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటాల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్) లో భౌతిక శాస్త్ర అధ్యాపకునిగా పనిచేసాడు.అతనిని "భారత అణు కార్యక్రమానికి పితామహుడు" అని పిలుస్తారు. అతను భాభా అటామిక్ ఎనర్జీ ఎస్టాబ్లిష్మెంట్, ట్రోంబే (ఏఈఈటి) కు వ్యవస్థాపక డైరెక్టర్. అతని గౌరవార్థం ఆ సంస్థకు భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్ అని పేరు పెట్టారు. భారత అభివృద్ధికి మూలస్తంభాలుగా ఉన్న టీఐఎఫ్ఆర్, ఏఈఈటి అణ్వాయుధాల సంస్థలకు అతను డైరెక్టర్‌గా పర్యవేక్షించాడు. అతనికి ఆడమ్స్ ప్రైజ్ (1942), పద్మభూషణ (1954) పురస్కారాలు లభించాయి. 1951, 1953?1956లలో అతను భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతికి నామినేట్ చేయబడ్డాడు.భాభా సాధారణంగా భారత అణుశక్తికి పితామహుడిగా గుర్తించబడ్డాడు.

అంతేకాకుండా, యురేనియం నిల్వల కంటే దేశంలోని విస్తారంగా లభ్యమవుతున్న థోరియం నిల్వల నుండి శక్తిని వెలికి తీయడంపై దృష్టి సారించే వ్యూహాన్ని రూపొందించిన ఘనత ఆయనకు ఉంది. ఈ థోరియం కేంద్రీకృత వ్యూహం ప్రపంచంలోని అన్ని దేశాల కంటే భిన్నంగా ఉంది. ఈ వ్యూహాత్మక లక్ష్యాన్ని సాధించడానికి భాభా ప్రతిపాదించిన విధానం భారతదేశం యొక్క మూడు దశల అణు విద్యుత్ కార్యక్రమంగా మారింది.1966 జనవరి 24 న మోంట్ బ్లాంక్ సమీపంలో ఎయిర్ ఇండియా ఫ్లైట్ 101 కూలిపోవడంతో హోమి జె. భాభా మరణించాడు.





# జనగణమన ను జాతీయ గీతంగా స్వీకరించింది ఈరోజే

**-1950 జనవరి 24**

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**

జనగణమన భారత జాతీయగీతం. నోబెల్ బహుమతి గ్రహీత, రవీంద్రనాథ్ టాగోర్ రాసిన బెంగాలీ గీతం లోని మొదటి భాగం ఇది. 1911లో మొదటి సారిగా పాడిన ఈ గీతాన్ని 1950 జనవరి 24 న జాతీయగీతంగా రాజ్యాంగ సభ స్వీకరించింది. ఈ గీతానికి సంగీత బాణీ కూడా ఠాగూర్ సృష్టించాడు. బాణీ కనుగుణంగా ఈ గీతాలాపన చేసేందుకు 52 సెకండ్లు పడుతుంది. అప్పుడప్పుడు మొదటి, చివరి పాదాలను మాత్రమే పాడే పద్ధతి కూడా ఉంది. దీనికి 20 సెకండ్లు పడుతుంది. ఠాగూర్ జనగణమనను 1919 లో మదనపల్లెలో ఆంగ్లములోకి తర్జుమా చేశాడని భావిస్తారు. ఈ తర్జుమా ప్రతి నేటికినీ బీసెంట్ థియోసాఫికల్ కాలేజి మదనపల్లెలో యున్నది. మొదటిసారి బహిరంగంగా జనగణమన గీతాన్ని ఆలపించింది మదనపల్లెలోనే. 1919 ఫిబ్రవరి 28న తన స్నేహితుడు, బిసెంట్ థియోసాఫికల్ కాలేజి ప్రిన్సిపాలు అయిన జేమ్స్ హెచ్. కజిన్స్ కోరిక మేరకు కొంత మంది విద్యార్థులను పోగు చేసుకొని జనగణమనను బెంగాలీలో ఆలపించాడు.

జనగణమన-అధినాయక జయ హే భారతభాగ్యవిధాతా!
పంజాబ సింధు గుజరాత మరాఠా ద్రావిడ ఉత్కళ బంగ
వింధ్య హిమాచల యమునా గంగా ఉచ్ఛలజలధితరంగ
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిష మాగే,
గాహే తవ జయగాథా?
జనగణమంగళదాయక జయ హే భారతభాగ్యవిధాతా!
జయ హే, జయ హే, జయ హే, జయ జయ జయ జయ హే??




తెలుగులో అర్థం : పంజాబు, సింధు, గుజరాత్ మహారాష్ట్ర లతో కూడిన పశ్చిమ తీర ప్రాంతాము తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, తుళు భాషలతో కూడిన ద్రావిడ ప్రాంతము ఒరిస్సా మొదలైన రాష్ట్రాలతో కూడిన తూర్పు తీర ఉత్కల ప్రాంతము ఈశాన్య రాష్ట్రాలతో కూడిన బెంగాల్ ప్రాంతము.. వింధ్య హిమాలయ పర్వతాలు, యమున గంగలు పై కంటే ఎగసే సముద్ర తరంగాలు ఇవన్నీ.. తమరి శుభ నామమే తలుచుకుంటూ ఉన్నాయి

తమరి శుభ ఆశిస్సుల నే కోరుకుంటున్నాయి తమరి విజయగాధనే పాడుకుంటున్నాయి ఓ జనసమూహాల మనసుల అధినాయక.. మీకు జయము! ఓ భారత భాగ్య విధాత, మీకు జయము! నిత్య జయము!

# చలికాలంలో రోజుకు రెండు ఖర్జూరాలు తిన్నారంటే ఏం జరుగుతుందో తెలుసా?



ఖర్జూరాల్లో మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్ వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ ఎముకల్ని బలంగా ఉంచడానికి సహాయపడతాయి. రోజుకు రెండు ఖర్జూరాలను తింటే మీ గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. వీటిలో ఉండే మెగ్నీషియం, పొటాషియం లు రక్తపోటును తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఖర్జూరాల్లో మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్ వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ ఎముకల్ని బలంగా ఉంచడానికి సహాయపడతాయి. రోజుకు రెండు ఖర్జూరాలను తింటే మీ గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. వీటిలో ఉండే మెగ్నీషియం, పొటాషియం లు రక్తపోటును తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. రోజుకు రెండు ఖర్జూరాలను తింటే మలబద్ధకం సమస్య తగ్గిపోతుంది. దీనిలో ఉండే ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరిచి మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. రోజుకు రెండు ఖర్జూరాలను తింటే మీ ఇమ్యూనిటీ పవర్ కూడా పెరుగుతుంది. దీనిలో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి.ఆరోగ్య నిపుణుల ప్రకారం.. రోజుకు రెండు ఖర్జూరాలను తింటే మలబద్ధకం సమస్య తగ్గిపోతుంది. దీనిలో ఉండే ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరిచి మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. రోజుకు రెండు ఖర్జూరాలను తింటే మీ ఇమ్యూనిటీ పవర్ కూడా పెరుగుతుంది. దీనిలో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి.ఖర్జూరాలు శరీరంలో రక్తాన్ని పెంచడానికి కూడా ఉపయోగపడతాయి. ఇవి శరీరంలో ఇనుమును పెంచి రక్తహీనతను తగ్గిస్తాయి. రోజుకు రెండు ఖర్జూరాలను తిన్న వారి చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంటుంది. ఖర్జూరాల్లోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు చర్మాన్ని హెల్తీగా ఉంచుతాయి.ఖర్జూరాలు శరీరంలో రక్తాన్ని పెంచడానికి కూడా ఉపయోగపడతాయి. ఇవి శరీరంలో ఇనుమును పెంచి రక్తహీనతను తగ్గిస్తాయి. రోజుకు రెండు ఖర్జూరాలను తిన్న వారి చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంటుంది. ఖర్జూరాల్లోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు చర్మాన్ని హెల్తీగా ఉంచుతాయి.ఖర్జూరాల్లో మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్ వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ ఎముకల్ని బలంగా ఉంచడానికి సహాయపడతాయి. రోజుకు రెండు ఖర్జూరాలను తింటే మీ గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. వీటిలో ఉండే మెగ్నీషియం, పొటాషియం లు రక్తపోటును తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఖర్జూరాల్లో మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్ వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ ఎముకల్ని బలంగా ఉంచడానికి సహాయపడతాయి. రోజుకు రెండు ఖర్జూరాలను తింటే మీ గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. వీటిలో ఉండే మెగ్నీషియం, పొటాషియం లు రక్తపోటును తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.రోజుకు రెండు ఖర్జూరాలను తింటే మీ ఇమ్యూనిటీ పవర్ కూడా పెరుగుతుంది. దీనిలో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. రోజుకు రెండు ఖర్జూరాలను తిన్న వారి చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంటుంది. ఖర్జూరాల్లోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు చర్మాన్ని హెల్తీగా ఉంచుతాయి.రోజుకు రెండు ఖర్జూరాలను తింటే మీ ఇమ్యూనిటీ పవర్ కూడా పెరుగుతుంది. దీనిలో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. రోజుకు రెండు ఖర్జూరాలను తిన్న వారి చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంటుంది. ఖర్జూరాల్లోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు చర్మాన్ని హెల్తీగా ఉంచుతాయి.



# నల్గొండ కాంగ్రెస్‌లో కొత్త వర్సెస్ పాత

**నల్గొండ :** నల్గొండ కాంగ్రెస్‌లో కొత్త, పాతల పంచాయితీ నడుస్తోంది. ముఖ్యంగా నకిరేకల్ నియోజకవర్గంలో భర్తీ చేసిన నామినేటెడ్ పోస్టుల విషయంలో..ఎమ్మెల్యే వేముల వీరేశం వర్సెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నట్లుగా మారాయట పాలిటిక్స్. నకిరేకల్ సెగ్మెంట్‌లోని మార్కెట్ కమిటీల నియామకంలో తమ వర్గానికి, సీనియర్ నేతలకు అన్యాయం జరిగిందని భావిస్తోందట కోమటిరెడ్డి టీమ్.వేముల వీరేశంతో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నేతలకు నామినేటెడ్ పోస్టులు కట్టబెట్టారని..ఆ నేతలకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం ఏంటంటూ లోకల్ లీడర్లు గళమెత్తున్నారట. దీంతో ఎమ్మెల్యే వేముల వీరేశం వర్సెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నట్లుగా మారిపోయిందట సీన్.మొన్నటి వరకు అంతా బానే కనిపించినా..నకిరేకల్ నియోజకవర్గంలో అసలు కథ ఇప్పుడే షురూ అయిందన్న టాక్ వినిపిస్తోంది. నియోజకవర్గంలో అధికార పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయిందని..పాత, కొత్త కాంగ్రెస్ పార్టీ అంటూ క్యాడర్ కూడా రెండు వర్గాలుగా విడిపోయారనే చర్చ జరుగుతోంది. ఇక నామినేటెడ్ పోస్టల ఇష్యూ మరింత చిచ్చురేపిందట. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కట్‌పల్లి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత మండలం.ఒకప్పుడు నల్గొండ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న చిట్యాల, నార్కట్‌పల్లి మండలాలు 2009 నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా నకిరేకల్ సెగ్మెంట్‌లో కలిశాయి. దీంతో నకిరేకల్ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి బలమైన క్యాడర్, అనుచరవర్గం ఉంది. అందుకే ఎన్నికలకు ముందు వేముల వీరేశం కాంగ్రెస్‌లో చేరేందుకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సుముఖత కోసం చాలా రోజులు ఆగాల్సి వచ్చిందంటుంటారు. అయితే అధికారంలోకి వస్తే తమ హవానే నడుస్తుందని భావించిన కోమటిరెడ్డి వర్గం..అడుగడుగునా ఇబ్బందులే ఎదురవుతున్నాయని ఫీలవుతుందట.కోమటిరెడ్డి వర్గం అసంతృప్తికి ఇటీవల నియమించిన చిట్యాల, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీల కొత్త కార్యవర్గమేనట. చిట్యాల, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యుల్లో మొదటి నుంచి పార్టీ జెండా మోసినోళ్ల పేరు ఒక్కటి లేదట. బయట నుంచి వచ్చిన వారికి పదవులు కట్టబెట్టారట. చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమించిన నర్రా మోహన్ రెడ్డిది టీడీపీ, బీఆర్ఎస్ బ్యాక్ గ్రౌండ్. అసెంబ్లీ ఎన్నికల ముందు ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి కాంగ్రెస్‌లోకి వచ్చారు.అక్కడ ఇదే పోస్ట్‌పై సీనియర్ నేత పోకల దేవదాసుతో పాటు చాలా మంది సీనియర్లు గంపెడాశలు పెట్టుకున్నారట. అటు కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రధాన అనుచరుడు చిన్న వెంకట్ రెడ్డి కూడా తన వర్గానికే మార్కెట్ ఛైర్మన్ పదవి ఇప్పించుకునేందుకు లాబీయింగ్ చేసినా..భంగపాటే ఎదురైందట. ఇక నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్‌లోనూ సేమ్ సీన్. అక్కడ కూడా కొత్త మార్కెట్ ఛైర్మన్‌గా గుత్తా మంజులా రెడ్డిని నియమించారు. ఈమె కూడా ఎన్నికల ముందు వేముల వీరేశంతో కలిసి బీఆర్ఎస్ నుంచి వచ్చారు.ఒక నామినేటెడ్ పోస్టల విషయంలోనే కాదు..మంత్రి కోమటిరెడ్డి అనుచరుడు అంటే చాలు..సదరు నేతను దూరం పెడుతున్నారట ఎమ్మెల్యే వేముల వీరేశం. తనతో పాటు పార్టీలోకి వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని గుస్సా అవుతున్నారు సీనియర్ కాంగ్రెస్ లీడర్లు. కనీసం అధికారిక కార్యక్రమాలకు కూడా సమాచారం ఇవ్వడం లేదట.అసలు పార్టీలో ప్రాధాన్యత, గౌరవం లేదని..పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఇంత అవమానం ఎదుర్కోలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఎన్నోసార్లు చెప్పుకుంటూ బాధ పడ్డారట క్యాడర్, లీడర్లు. వేముల వీరేశం చేరికను వ్యతిరేకిస్తే విన్నారా..వద్దూ వద్దూ అంటే కావాలని తెచ్చి పెట్టుకున్నారు..ఇప్పుడు చేయడానికేమీ లేదని తన అనుచరులపై గరం గరం అవుతున్నారట మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. దాంతో మింగలేక కక్కలేక..అలా అని పార్టీని వీడలేక అయోమయంలో పడిపోయారట కోమటిరెడ్డి వర్గం నేతలు.ఇక నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొనే కార్యక్రమాలకు ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరులు ఎవరూ హాజరుకావడం లేదట. కోమటిరెడ్డిని కలవడానికి కానీ..కార్యక్రమాలకు కానీ ఎవ్వరూ వెళ్లొద్దని మౌఖిక ఆదేశాలు వెళ్లాయట. ఈ మాట ఎవరూ ఇచ్చారంటే..అందరి వేళ్ళు ఎమ్మెల్యే వేముల వీరేశం వైపే చూపిస్తున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇటీవల నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనయుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలకు స్వయంగా మంత్రి హాజరైనా..ఎమ్మెల్యే వీరేశం కానీ.. ఆయన అనుచరులు కానీ అందులో పాల్గొనకపోవడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఎమ్మెల్యే వీరేశం మాత్రం తమ మధ్య ఎలాంటి గ్యాప్ లేదని..అంతా బానే ఉందని చెప్పుకొస్తున్నారు. నకిరేకల్ కాంగ్రెస్‌లో కొత్త, పాతల పంచాయితీ ఎక్కడ వరకు దారితీస్తుందో వేచి చూడాలి మరి.

## భార్యను చంపేముందు కుక్కను చంపాడు



**రంగారెడ్డి :** భార్యను చంపి డెడ్ బాడీని కుక్కర్లో ఉడకపెట్టిన భర్త.. కేసులో సంచలన విషయాలు బయటపడ్డాయి. భార్య మాధవిని చంపి ఆనవాళ్లు లేకుండా చేయాలని భర్త గురుమూర్తి భావించాడు. మటన్ కొట్టే కత్తితో భార్య శరీరాన్ని ముక్కలుగా నరికాడు. ఆపై ఎముకల నుంచి మాంసాన్ని వేరు చేసి కుక్కర్లో ఉడికించాడు. ఎముకలను కాల్చి, ఆపై దంచి పొడి చేసి ఆనవాళ్లు లేకుండా చేయడానికి ప్రయత్నం చేసాడు. వీటన్నిటినీ కవర్లలో పెట్టి జిల్లెలగూడ చెరువులో పడేసాడు. భార్యను చంపడానికి ముందు అతను ప్రాక్టీస్ కోసం ఓ కుక్కను చంపినట్టు సమాచారం.

## బీసీ సమర శంఖారావం గోడ పత్రిక ఆవిష్కరణ

**సికింద్రాబాద్** ఈనెల 30వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిర్వహించతలపెట్టిన బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. సభకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించారు. కార్యక్రమానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై గోడ పత్రికను ఆవిష్కరించారు.

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటు వంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు ప్రైవేట్ యూనివర్సిటీలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభ నిర్వహిస్తున్నామని ఈ సభకు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయినప్పటికీ గత ఐదేళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్లు విడుదల చేయకుండా అలసత్వం వహిస్తుందని మండిపడ్డారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమై మళ్ళీ వాళ్ళ కులవృత్తులు చేసుకునే పరిస్థితి వచ్చింది అన్నారు.

## మాదన్న పేటలో వక్ఫ్ బోర్డ్ స్థల రక్షణకు చర్యలు

**సైదాబాద్** మాదన్నపేట ఈద్గా ముందు ఉన్నస్మశానవాటిక వక్ఫ్ బోర్డ్ స్థలాన్ని సంరక్షణకు చర్యలు చేపడతామని తెలంగాణా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ ఆజాముల్లా తెలిపారు.యకత్ పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. మాదన్నపేట లో వక్ఫ్ బోర్డ్ స్థలాన్ని కొందరు కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని ఎంపీ,ఎమ్మెల్యే లు పిర్యాదు చేశారని అన్నారు. స్థలంలో అక్రమ నిర్మాణాలు జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.

## మియాపూర్‌లో సినీ దర్శకుడు అదృశ్యం.

**హైదరాబాద్** మియాపూర్ లో నివాసం ఉండే ఓ సినీ దర్శకుడు అదృశ్యం అయిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం. మియాపూర్ ఫ్రెండ్స్ కాలనీ యస్వీ హెచ్ ప్లాజాలో నివాసం ఉంటున్న ఓంరమేష్ కృష్ణ (46) సినీపరిశ్రమలో దర్శకుడిగా పనిచేస్తున్నారు.ఈ నెల 4వ తేదీ ఉదయం పని నిమిత్తం బయటకు వెళ్ళారు . అయితే అతను తిరిగి ఇంటికి రాలేదు. దీంతో అతని భార్య , కుటుంబ సభ్యులు అతని కోసం ఎంత వెతికినా అతని జాడ దొరకలేదు. అతని భార్య శ్రీదేవి మంగళవారం మియాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎంసూర్య ఘర్ ముఫ్త్ బీజిలి యోజన పథకం ప్రారంభించిన కలెక్టర్ లక్ష్మీషా

**గన్నవరం** విజయవాడ రూరల్ ఎనికేపాడు గ్రామంలో వీర రాఘవయ్య ఇంటి గృహము పై ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా గురువారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం సూర్య ఘర్ జిల్లాలోనే కాకుండా రాష్ట్ర మొత్తం పెద్ద ఎత్తున ప్రారంభించాలి. ఈ పథకం ఎస్సీ ఎస్టీలకు పూర్తి ఫ్రీ కాస్ట్ తో లబ్ధి చేకూరుతుంది. ఈ పథకం ముఖ్య ఉద్దేశం విద్యుత్ శక్తి లేకుండా సూర్య రశ్మీ సోలార్ ద్వారా పవర్ ఉత్పత్తి అవుతుంది. ఇప్పటికే ఎన్టీఆర్ జిల్లాలో 60 వేల మంది రిజిస్టర్ చేసుకున్నారు. సంవత్సరానికి జిల్లాలో రెండు లక్షలు కుటుంబాలకు టార్గెట్ పెట్టుకున్నాం. ఈ పథకంలో 78 వేల వరకు ఫ్రీ సబ్సిడీ ఉంది మిగతా అమౌంట్ బ్యాంకు లోన్ ద్వారా కూడా చెల్లించుకోవచ్చు. త్రీ కిలో వాట్స్ సోలార్ పథకం ద్వారా నెలకి 360 యూనిట్లు పవర్ ఉత్పత్తి అవుతుందని అన్నారు.

## భద్రతా వలయంలో శంషాబాద్ విమానాశ్రయం

**హైదరాబాద్** గణతంత్ర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్టుకు నిఘవర్గాలు రెడ్ అలర్ట్ ప్రకటించాయి ఈ సందర్భంగా పోలీసులు, భద్రతా అధికారులు కూడా అప్రమత్తం అయ్యారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టులో నిఘా వర్గాలు అలెర్ట్ అయ్యారు. ఈ నెల 30 వరకు ఎయిర్ పోర్ట్?లో రెడ్ అలెర్ట్ కొనసాగుతుందని తెలిపారు. ఈనెల 30 వరకు ఎయిర్ పోర్ట్?కు సందర్శకులు ఎవరు రావద్దని ఆదేశాలు జారీ చేశారు.

ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా సిఐఎస్ఎఫ్ భద్రతా అధికారులు ఎయిర్ పోర్టులో భద్రతను కట్టు దిట్టం చేశారు. ఎయిర్ పోర్ట్ ప్రధాన దారిలో బాంబ్ స్క్వాడ్, డాంగ్ స్క్వాడ్ తనిఖీలు చేపడుతున్నారు. ఎయిర్ పోర్టుకు వచ్చే వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. అనుమానం వచ్చిన వాహనాలను తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు. ఎయిర్పోర్టుకు వచ్చే సందర్శకులకు అనుమతి నిరాకరించారు. అనుమానితులు, అనుమానిత వస్తువులు, అనుమానిత వాహనాలు కనిపిస్తే క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

## తన కార్యాలయంపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే గూడెం

**సంగారెడ్డి** పటాన్ చెరు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నేతల దాడిని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఖండించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నేతల దాడి దుర్మార్గమైన ఆలోచన. దాడి వెనుక నుండి నడిపించిన కాటా శ్రీనివాస్ గౌడ్ దుర్మార్గుడు. జీవితంలో కాటా శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే గా గెలవడని అన్నారు.మూడుసార్లు ఓడిన కాటా శ్రీనివాస్ గౌడ్ కు కనీసం సిగ్గు లేదు.. రాలేదు. ఒకసారి ప్రజలు సర్పంచ్ గా గెలిపిస్తే ట్రెజరిని పూర్తిగా మాయం చేసాడు. పిచ్చి పిచ్చి ఆలోచనలను కాటా మానుకోవాలిపటాన్ చెరు నియోజకవర్గంలోని 3 మునిసిపాలిటీలకు కాలపరిమితి పూర్తవుతున్న క్రమంలో అభివృద్ధి పనులకు వేగంగా శంకుస్థాపనలు చేసుకుంటున్న క్రమంలో సహకరించాల్సిన కాంగ్రెస్ నేతలు, వ్యతిరేకంగా కార్యక్రమాలు చేయటం మంచిది కాదు.క్యాంప్ కార్యాలయం ఎమ్మెల్యే ఇళ్లు లాంటిది దానిపై దాడి చేయటం దారుణమని అన్నారు. కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో తనకు తెలుసు. కొందరు చీప్ మెంటాలిటీతో పని చేస్తున్నారు. క్యాంప్ కార్యాలయం పై దాడికి సంబంధించి జిల్లా ఎస్పి, ఐజిలతో పాటు కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేయటం జరిగిందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు..

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**వనపర్తి** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలతో పాటు అన్ని వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ డైరెక్టర్, ఉజ్జన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిలు పేర్కొన్నారు గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్టి బాలికల గురుకుల విద్యాలయంలో వారు విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వసతి గృహాల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో 40% డైట్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, వీటితోపాటు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులను నిర్మిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గంలో మైనార్టీలకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి 43 పనుల మంజూరీలను కోరుతూ, ఉద్యాన శాఖ తరపున మంజూరు చేసే తుంపర సేద్యం కు సంబంధించి 3600 యూనిట్లను మంజూరు చేయాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నేరుగా నివేదికలను సమర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో విప్రో విస్తరణ

**- గోపనపల్లి క్యాంపస్ లో కొత్త ఐటీ సెంటర్**

**- 5000 మంది ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు**

విప్రో కంపెనీ హైదరాబాద్లో తమ క్యాంపస్ విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని గోపనపల్లి లో కొత్తగా మరో ఐటీ సెంటర్ నెలకొల్పనుంది. దీంతో అదనంగా 5000 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి.దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, విప్రో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ తో సమావేశమయ్యారు. అనంతరం ఈ కీలక ప్రకటన విడుదల చేశారు.హైదరాబాద్‌లో ఐటీ రంగం వృద్ధిలో విప్రో కీలక భాగస్వామి. విప్రో క్యాంపస్ విస్తరణతో రాష్ట్రంలో సాంకేతిక రంగం మరింత వృద్ధి చెందనుంది. ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగనున్నాయి.కొత్త ఐటీ సెంటర్ రాబోయే రెండు మూడేండ్లలో పూర్తవుతుంది. ప్రభుత్వంతో విప్రో చేసుకున్న ఒప్పందంతో ప్రపంచ ఐటీ పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ ఖ్యాతి మరింత బలోపేతమవుతుంది. విప్రో విస్తరణ ప్రణాళికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. విప్రో లాంటి పేరొందిన సంస్థలకు తగిన మద్దతు ఇచ్చేందుకు, వ్యాపారాలందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు.కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, అవకాశాలు సృష్టించడానికి తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం తమకు ఉత్సాహంగా ఉందని ఈ సందర్భంగా విప్రో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ అన్నారు.యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం పంచుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు విప్రో కంపెనీని ఆహ్వానించారు.

## పాలకుర్తి బస్టాండ్ ను సందర్శించి పరిశీలించిన సీఐ మహేందర్ రెడ్డి

**జనగామ** పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ను సందర్శించి ప్రయాణికులతో బస్టాండ్ సద్వినియోగం చేసుకోవాలని ప్రయాణికులకు సౌకర్యార్థం బస్టాండ్ లో అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేశామని ప్రయాణికులకు తెలియజేశారు. బస్ డ్రైవర్లను కూడా బస్టాండ్ లోనే బస్సు ఆపాలని రాజీవ్ చౌరస్తా వద్ద బస్సులు ఆపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కాబట్టి బస్సులు ప్రతి ఒక్కటి బస్టాండ్ లోనే ఆపి ప్రయాణికులకు గమ్యస్థానాలకు జాగ్రత్తగా చేరవేయాలని పాలకుర్తి బస్టాండ్ పాయింట్ కంట్రోలర్ కు సూచనలు చేశారు, అలాగే బస్టాండ్ ప్రాంగణాన్ని మొత్తం కలియ తిరుగుతూ పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు, బస్టాండ్ పునరుద్ధరణలో విశేష కృషి చేసిన ఎస్ఐ లింగారెడ్డిని ప్రశంసించారు.

## అక్రమ నిర్మాణాల తొలగింపు పాతబస్తీనుంచి మొదలు పెట్టాలి

**హైదరాబాద్** అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. పేదల ఇండ్లను అధికారులు తొలిగించడం సరైంది కాదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. గురువారం నాడు ఆదర్శ్ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అయన ఖైరతాబాద్ , సోమాజిగూడ డివిజన్ కు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓల్డ్ సిటీ లో అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా. మొదలు పెడితే అక్కడి నుండే తొలగింపులు చేయాలి. అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోంది. హైదరాబాద్ లో పుట్టి పెరిగిన వాడిని... హైదరాబాద్ ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ ఉండలేను. పేద ప్రజల జీవనాధారం దెబ్బతిస్తే , వారికి అండగా ఉంటాను. అధికారులు తామే సుప్రీం అనుకుంటున్నారు. అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తే ఆ ప్రభుత్వాలు మనుగడ ఉండదు. ప్రభుత్వ ఆధీనంలో అధికారులు పని చేయాలి. హైడ్రా చెరువులను కాపాడటానికి పని చేస్తుంది , దానిని స్వాగతిస్తున్నాను. పబ్లిక్ నోటీస్ ఇచ్చి , కూల్చివేతలు చేయాలని అన్నారు.

## ట్రాఫిక్ కు ఇబ్బందులు కల్పిస్తే చర్యలు తప్పవు

**- తేల్చి చెప్పిన మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**హైదరాబాద్** మోండా మార్కెట్, రాంగోపాల్ పేట, బేగంపేట డివిజన్ లలో ఫుట్ పాత్ వ్యాపారులతో న ఎమ్మెల్యే,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పోలీస్ అధికారులు సమావేశమయ్యారు. నిర్ధేశించిన స్థలాల్లో నే వ్యాపారాలు జరుపుకోవాలని,రోడ్లపైకి వచ్చి ట్రాఫిక్ కు, ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తే అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ఫుట్ పాత్ వ్యాపారులు అధికారులకు సహకరించాలని అన్నారు. ట్రాఫిక్ కు ఇబ్బందులు కల్పిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పటాన్ చెరు కాంగ్రెస్ ధర్నాలో ఉద్రిక్తత

**సంగారెడ్డి** గురువారం నాడు పటాన్ చెరు లో జరిగిన కాంగ్రెస్ ధర్నా లో ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యే మహిపాల్రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నం చేసారు. పోలీసులు అడ్డుకోవడంతో కాంగ్రెస్ కార్యకర్తల తీవ్ర వాగ్వివాదం, తోపులాట జరిగింది. అందుకు నిరసనగా కాంగ్రెస్ నిరసనకారులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్రెడ్డి క్యాంప్ ఆఫీస్ ముట్టడించారు.

## దుబ్బాకలో అన్నచెల్లెళ్ళ మధ్య చిచ్చు పెట్టిన రాజకీయాలు

- అన్నచెల్లెళ్లను కలిపిన దుబ్బాక చివరి మున్సిపల్ సమావేశం
- ఐదేళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకొని భావోద్వేగానికి లోనైన అన్నాచెల్లెళ్ళు
- ఆత్మీయ ఆలింగనం చేసుకుని కన్నీటి పర్యంతమవడంతో కంటతడి పెట్టిన తోటి కౌన్సిలర్లు



**దుబ్బాక** దుబ్బాకలో అన్నచెల్లెళ్ళ మధ్య రాజకీయాలు నిప్పు పెట్టాయి. దూరం చేసాయి. చివరకు దుబ్బాక చివరి మునిసిపల్ భేటీ ఆ అన్నచెల్లెళ్లను కలిపింది. ఐదేళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకొని అన్నాచెల్లెళ్ళు భావోద్వేగానికి లోనయ్యారు. గత మున్సిపల్ ఎన్నికల్లో 2,3 వార్డులలో స్వతంత్ర అభ్యర్థిగా అన్న మల్లారెడ్డి, బీఆర్ఎస్ నుంచి చెల్లెలు దేవలక్ష్మి గెలుపొందారు. పక్కపక్కనే ఇద్దరి వార్డులు ఉండటంతో అభివృద్ధి విషయంలో ఇద్దరి మధ్య వైరం మొదలయింది. ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయికి రాజకీయం దారి తీసింది. చివరి మున్సిపల్ సమావేశంలో అన్నాచెల్లెళ్లను తోటి కౌన్సిలర్లు కలిపారు.

## శానిటేషన్ దుకాణంలో అగ్ని ప్రమాదం

**మేడ్చల్** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికులు వివరాలు ప్రకారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని జాతీయ రహదారి పక్కన క్లాసిక్ డాబా వద్ద ఉన్న పోలిక్యాబ్ శానిటేషన్ ఎలక్ట్రికల్ షాప్ లో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది ఒక ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. సుమారుగా కోటి కి పైగా ఆస్తి నష్టం ఉంటుందని షాప్ యజమాని తెలిపారు.ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు

## భావి ప్రధాని గాలోకేష్... ఎమ్మెల్యే వేగుళ్ళ...



**మండపేట** దేశం గర్వించదగ్గ నాయకత్వ పటిమ ఉన్న మంత్రి నారా లోకేష్ భావితరాల ప్రధాని కావాలని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. యువ నాయకులు మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మండపేట పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యువనాయకుడు అంటే లోకేష్ లా ఉండాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నారా లోకేష్ ను లక్ష్యం గా చేసి ఎన్ని ముప్పుతిప్పలు పెట్టారో అందరికి తెలుసునన్నారు. అయినప్పటికీ అన్ని ఆటుపోట్లను తట్టుకుని యువగళం పాదయాత్రతో తన సత్తాని చాటిచెప్పిన వ్యక్తి లోకేష్ అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలన్నారు. కోటి సభ్యత్వాలు దాటి అంతర్జాతీయంగా ఎవరు సాధించని రికార్డు సాధించి అందరి చూపు రాష్ట్రం వైపు చూసేలా చేశారంటే అది ఆయనకున్న పటిమకి నిదర్శనం అన్నారు. లోకేష్ భారతదేశానికే బావి ప్రధానిగా రూపుదిద్దుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. లోకేష్ కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని తెలిపారు. కేక్ కట్ చేసి లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రు శ్రీవర ప్రకాష్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, వాకచర్ల గుప్తా, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి రాంబాబు, రాష్ట్ర ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్, ఆయా వార్డు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గెలిచినా హవా వాళ్లదేనా

**విజయవాడ** ఆంధ్రప్రదేశ్ లో గత ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించింది. జనసేన వంద శాతం స్ట్రైక్ రేట్ ను సాధించింది. 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ ఆరు స్థానాల్లోనే గెలిచింది. మిగిలిన అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలిచారు. తెలుగుదేశం పార్టీ గెలిచిన స్థానాలతో పాటు వైసీపీ, బీజేపీ ఓటమి పాలయిన శాసనసభ నియోజకవర్గాల్లో సహజంగా టీడీపీ ఇన్ ఛార్జులదే పై చేయి అయింది. ఎందుకంటే టీడీపీ యాభై వసంతాలు నిండిన పార్టీ. దానికి అన్ని నియోజకవర్గాల్లో బలమైన నేతలతో పాటు క్యాడర్ కూడా ఉంది. జనసేన నేతలున్నప్పటికీ పరిస్థితుల్లో అది క్షేత్ర స్థాయిలో బలోపేతం కాలేదు.జనసేనకు సామాజికవర్గం, అభిమానులు మాత్రమే ఓటు బ్యాంకు. అంతే తప్ప అన్ని నియోజకవర్గాల్లో బలమైన నేతలు లేరు. దాదాపు వందకు పైగా నియోజకవర్గాల్లో జనసేన నేతలు వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే కూటమిగా మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం, జగన్ ను ఓడించడానికి అందరూ కలిసి సమిష్టిగా ఒకరినొకరు సహకరించుకోవడంతో ఇంతటి అద్భుతమైన విజయం సాధించిందన్న అంశంలో ఎవరికీ వేరే ఆలోచన లేదు. అయితే ఆ నియోజకవర్గాల్లో క్యాడర్ మాత్రం ఇప్పుడు ఇబ్బందులు పడుతుంది. టీడీపీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో మిత్రపక్షమైన జనసేన నేతలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు చాలా చోట్ల నుంచి వినిపిస్తున్నాయి. [illegible] – మూడో రోజు చంద్రబాబు దావోస్ లో పర్యటన టీడీపీ ఎమ్మెల్యేలు తప్పు కాకున్నా... అది టీడీపీ ఎమ్మెల్యేల తప్పు కాదు. ఎవరైనా తమ పార్టీ నేతలకు, తమ పార్టీకి చెందిన వారికే ఎందులోనైనా ప్రాధాన్యత ఇవ్వాలని చూస్తారు. ఇతర పార్టీల నేతలకు వారు మిత్రపక్షమైనా ప్రయోజనాలు చేకూరిస్తే భవిష్యత్ లో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. అందుకే టీడీపీ ఎమ్మెల్యేల వైఖరిని కూడా తప్పుపట్టడానికి లేదు. వాళ్లు తమ వారికే న్యాయం చేయాలనుకుంటారు. పదవుల్లోనైనా, కాంట్రాక్టు పనులైనా వారికే అప్పగించేందుకు సిద్ధమవుతారు. ఇది జనసేన స్థానిక నేతలకు మింగుడు పడటం లేదు. తూర్పు గోదావరి జిల్లాలోనే ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయి. దీంతో జనసేన స్థానిక నాయకులు తమకు న్యాయం చేయడం లేదని అధినాయకత్వానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ ఉమ్మడి కృష్ణా జిల్లాలో తనకు ప్రాధాన్యత ఇవ్వలేదంటూ జనసేన నేత సంతోష్ ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన ఇందుకు ఉదాహరణ. ప్రస్తుతం విజయవాడలో చికిత్స పొందుతున్నారు. జనసేన ప్రాధాన్యత ను తగ్గిస్తున్నారంటూ ఎంపీపీ ముందు ఆత్మహత్య యత్నం చేసిన జనసేన నాయకుడు సంతోష్ పరిస్థితి విషమంగా ఉండటంతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి కొనసాగిస్తున్నారు. టిడిపి నాయకుల దురుసు వైఖరిని ప్రశ్నించిన పట్టించుకోకపోవడంతోనే ఆత్మహత్య యత్నానికి సంతోష్ పాల్పడ్డారని స్థానిక జనసేన నేతలు తెలిపారు. ఇలా అనేక నియోజకవర్గాల్లో పరిస్థితులు ఉన్నప్పటికీ పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదన్న వార్తలు అనేకం వస్తున్నాయి. అందుకే పవన్ ఫీల్డ్ లెవెల్ లో ఫోకస్ చేయకపోతే ఉన్న పార్టీ క్యాడర్ చేజారి పోయే పరిస్థితులు నెలకొన్నాయి

## తొక్కిసలాటపై విచారణ కమిటీ

**తిరుపతి :** ఏపీలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతి తొక్కిసలాట ఘటనకు సంబంధించి న్యాయ విచారణకు ఆదేశించింది. తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి ఉత్తర ద్వార దర్శనం 10 రోజులపాటు కల్పించారు. ఈనెల 10 నుంచి 19 వరకు భక్తులు స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం గుండా దర్శించుకున్నారు. అయితే ఈ దర్శనాలకు సంబంధించి టోకెన్ల జారీ ప్రక్రియ ఈనెల 9న తిరుపతిలో ప్రారంభించారు. చాలా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓ కేంద్రం వద్ద తొక్కిసలాట జరగడంతో ఆరుగురు భక్తులు చనిపోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. తిరుమల చరిత్రలోనే అత్యంత విషాద ఘటన ఇది. అందుకే ప్రభుత్వం సీరియస్ చర్యలకు ఉపక్రమించింది. కొంతమంది అధికారులపై సస్పెన్షన్ వేటు వేసింది. మరికొందరిపై బదిలీ వేటు వేసింది. త్వరలో ఈవో తో పాటు అడిషనల్ ఈవో పై చర్యలు ఉంటాయని ప్రచారం నడిచింది. అయితే సరిగ్గా ఇదే సమయంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ సత్యనారాయణ మూర్తి నేతృత్వంలో న్యాయవిచారణ జరిపించాలని నిర్ణయించింది. ఆరు నెలల లోగా ఈ ఘటనపై న్యాయవిచ్చారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.ఈ ఘటనలో చనిపోయిన వారికి తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు 25 లక్షల రూపాయల చొప్పున పరిహారం అందజేసింది. అలాగే తీవ్రంగా గాయపడిన వారికి ఐదు లక్షలు, గాయాలైన వారికి రెండు లక్షలు చొప్పున పరిహారం అందించారు.

చనిపోయిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం కూడా ఇచ్చారు. ఆయా కుటుంబాల్లో చదువుకోవాల్సిన పిల్లల బాధ్యతను టీటీడీ తీసుకుంది. అయితే ఈ ఘటన విషయంలో ప్రతిపక్షాల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో.. న్యాయ విచారణకు ఆదేశించింది రాష్ట్ర ప్రభుత్వం.గత రెండు వారాలుగా తిరుపతితొక్కిసలాట ఘటనకు సంబంధించి వివాదం కొనసాగింది. ప్రభుత్వంతో పాటు టీటీడీపై విమర్శలు చేసింది వైసిపి. ఇందులో టిటిడి బాధ్యతరాహిత్యం ఉందని స్పష్టమైంది. అయితే ఈ విషయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్కువగా స్పందించారు. టీటీడీ ట్రస్ట్ బోర్డు తప్పకుండా క్షమాపణలు చెప్పాల్సిందేనని తేల్చి చెప్పారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్, ఈవో, అడిషనల్ ఈవో అంతా క్షమాపణలు చెప్పాలని కోరారు. స్వయంగా మృతుల కుటుంబాలను పరామర్శించి పరిహారం చెక్కులు అందించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో రెండు బృందాలు మృతుల కుటుంబాల వద్దకు వెళ్లి చెక్కులు పంపిణీ చేశాయి. అయితే ఈ వివాదం ఇప్పుడిప్పుడే సద్దుమణిగింది.

అయినా సరే న్యాయవిచారణకు ప్రభుత్వం ఆదేశించడం విశేషం.జస్టిస్ సత్యనారాయణమూర్తి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి. ఆయన నేతృత్వంలో ఈ తొక్కిసలాట ఘటనకు సంబంధించి విచారణ జరగనుంది. జూలై నాటికి నివేదిక అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే మరోవైపు టీటీడీ విషయంలో కఠిన చర్యలకు దిగేందుకు ప్రభుత్వం సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. సమూల ప్రక్షాళనకు.. టీటీడీలో సమన్వయానికి సైతం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. ముఖ్యంగా మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# కమలం...
# ఎవరి పరం

విజయవాడ : ఏపీ బీజేపీలో జిల్లా అధ్యక్షుల ఎంపిక పూర్తి కావడంతో రాష్ట్ర పార్టీ బాధ్యతలు ఎవరికి దక్కుతాయనే దానిపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. పురందేశ్వరి స్థానంలో మరొకరికి అవకాశం కల్పిస్తారని ప్రచారం జరుగుతున్నా ఆమెను కొనసాగించ అవకాశాలు లేకపోలేదని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.బీజేపీ అధ్యక్ష పీఠంపై కన్నేసిన వారిలో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి, ప్రస్తుతం ఏపీ క్యాబినెట్‌లో ఉన్న సత్యకుమార్ యాదవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం సుజనా చౌదరి కొన్ని రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన సుజనా చౌదరి విజయవాడ ఎంపీగా పోటీ చేయాలని భావించినా ఆయన చివరకు పశ్చిమ ఎమ్మెల్యే టిక్కెట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మంత్రి వర్గంలో కూడా చోటు దక్కలేదు. బీజేపీ తరపున సత్య కుమార్ యాదవ్‌కు క్యాబినెట్‌లో చోటు దక్కింది.ఏపీలో సొంతంగా ఎదిగేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ గత పదేళ్లుగా రకరకాల ప్రయోగాలు చేసింది. తొలుత కాపు సామాజిక వర్గాన్ని దరి చేర్చుకుంటే బీజేపీకి రాజకీయంగా కలిసి వస్తుందని ఆ పార్టీ భావించింది. అందులో భాగంగా సోము వీర్రాజు, కన్నా లక్ష్మీనారాయణలకు అధ్యక్ష బాధ్యతలు దక్కాయి. సామాజిక సమీకరణల్లో బీజేపీ ప్లాన్ పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో చివరకు పురందేశ్వరికి అధ్యక్ష బాధ్యతలు దక్కాయి.పురందేశ్వరి సారథ్యంలోనే సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. గత ఎన్నికల్లో టీడీపీతో బీజేపీ జట్టు కట్టడంలో పురందేశ్వరి ప్రయత్నాలు కొంత మేరకు ఉన్నాయి. ఆ తర్వాత టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి ఎన్నికల్లో పోటీ చేయడం, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీలు ఘన విజయం సాధించడం తెలిసిందే. పురంధేశ్వరి తర్వాత ఆ పార్టీ అధ్యక్ష పగ్గాలు ఎవరికి దక్కుతాయనే చర్చ కొంత కాలంగా బీజేపీలో సాగుతోంది. ఈ క్రమంలో రెండ్రోజుల క్రితం అన్ని జిల్లాల్లో అధ్యక్ష ఎన్నికలు కొలిక్కి రావడంతో రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఎవరికి దక్కుతాయనే చర్చ మొదలైంది.ప్రస్తుతం పార్టీ అధ్యక్షురాలిగా ఉన్న పురందేశ్వరి 2023 జూలైలో ఈ బాధ్యతలు చేపట్టారు. నెలాఖరులోగా కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి ఉంటుంది. నెలాఖరులోగా ఏపీ కొత్త అధ్యక్షుడిని నియమిస్తారని ఆ పార్టీలో ప్రచారం జరుగుతోంది. పురంధేశ్వరిని కొనసాగిస్తారనే వాదనలు కూడా ఉన్నాయి.

విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, మంత్రి సత్యకుమార్ యాదవ్, డాక్టర్ పార్థసారధి, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌తో పాటు రేసులో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి పేరు కూడాఉంది.ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో నిమగ్నమైన ఉన్న ఆ పార్టీ అగ్రనేతలు కొత్త అధ్యక్షుడి నియామకంపై అభిప్రాయాలు తెలపాలని రాష్ట్ర పార్టీ నేతలకు సూచించినట్టు చెబుతున్నారు. ఈ క్రమంలో ఎవరికి వారు తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. సోము వీర్రాజు వంటి నేతలు కూడా ఢిల్లీలో తన ప్రయత్నాల్లో ఉన్నారు. ఏపీలో సొంతంగా ఎదగాలని కొన్నేళ్లుగా ప్రయత్నిస్తోన్న బీజేపీ ఈసారి ఎవరికి ఛాన్స్ ఇస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# టీడీపీ గూటికి మోహన్ బాబు

**తిరుపతి :** చిత్తూరు జిల్లా రాజకీయాల్లో ఇప్పుడు మోహన్‌బాబు విద్యాసంస్థల ముందు వెలిసిన ఫ్లెక్సీలు హాట్ టాపిక్‌గా మారాయి. ఎంబీయూ ముందు తాజాగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఫ్లెక్సీలు సినిమా సెట్టింగులని తలపిస్తున్నాయి. గతంలో అక్కడ అభిమానులు ఏర్పాటు చేసిన బాలకృష్ణ ఫ్లెక్సీలను ఎంబీయూ సిబ్బంది తొలగించారు. ఇప్పుడు పాతమిత్రుడితో మోహన్‌బాబు దిగిన ఫొటోలతో పెద్దపెద్ద ఫ్లెక్సీలు అక్కడ ప్రత్యక్షమవ్వడం చర్చనీయాంశంగా మారిందిమంచు మోహన్ బాబు కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఇప్పటికే తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్శిటీలో జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తిగా ఉన్న ఆయన తనయుడు మంచు మనోజ్.. హైదరాబాద్ లోని ఇంటికి వెళ్లిన సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత తాజాగా సంక్రాంతి సందర్భంగా మోహన్ బాబు తల్లి తండ్రుల సమాధుల్ని దర్శించుకునే పేరుతో మనోజ్ మరో రచ్చకు తెరదీశారు. దానికి సంబంధించి ఇరువర్గాలపై హైదరాబాద్, చంద్రగిరిల్లో కేసులు నమోదు అయ్యాయి. మొత్తానికి మంచు ఫ్యామిలీ విభేదాలు డెయిలీ సీరియల్‌లా కొనసాగుతూనే ఉన్నాయఆ విభేదాలను పక్కన పెడితే సంక్రాంతి వేళ తన ఎంబీ యూనివర్శిటీ వద్ద మోహన్ బాబు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు పోస్టర్లు జిల్లాలో హాట్ టాపిక్ గా మారాయి. వర్సిటీ ఆవరణలో చంద్రబాబుతో కలిసి ఉన్న డిజిటల్ బోర్డులను ,ఫ్లెక్సీలను మోహన్ బాబు ప్రత్యేకంగా ఏర్పాటు చేయించడం, దానికి తోడు కుమారుడు విష్ణు సైతం నారా లోకేష్ తో ఉన్న ఫోటోలతో ఫ్లెక్సీలు వేయించడం పొలిటికల్‌గా హీట్ రేపుతోంది. అసలు కొన్నాళ్ళుగా మోహన్ బాబు.. పొలిటికల్‌గా ఏ రూట్ వెళ్ళాలో తెలియక మౌనంగా ఉన్నారనే చర్చ జోరుగా సాగుతున్న సమయంలో ఈ ఫ్లెక్సీలతో ఆయన అందరి అటెన్షన్ తనవైపు తిప్పుకున్నారుఒకప్పుడు టీడీపీలో యాక్టివ్ గా ఉన్న మంచు భక్తవత్సలం నాయుడు 1995 నుంచి 2001 వరకు రాజ్యసభ సభ్యుడిగా కూడా పని చేశారు. 2019 ఎన్నికల సమయానికి వైసీపీకి జై కొట్టారు. చంద్రబాబు నాయుడుపై తీవ్ర విమర్శలు చేశారు. దానికి తోడు మోహన్‌బాబు, మంచు విష్ణులు తన విద్యా సంస్థలలో ఉన్న విద్యార్థుల ఓట్లను నమోదు చేయించి మరీ వైసిపి ఓట్లు వేయించారు. చంద్రగిరి టీడీపీ అభ్యర్థి నామినేషన్ రోజు రహదారిని దిగ్బంధం చేసి మరీ నామినేషన్ కార్యక్రమం పెయిల్యూర్ చేయించడానికి ప్రయత్నము చేసాడనే విమర్శలున్నాయి. చంద్రబాబును ఓడించడమే లక్ష్యంగా వైసీపీకి సపోర్ట్ చేశారు.స్వయంగా జగన్ సొంత బాబాయ్ కుతురు విరానికారెడ్డిని ప్రేమ వివాహం చేసుకున్న మంచు విష్ణు, తండ్రితో కలిసి వైసీపీ కోసం బానే కష్టపడ్డారు కానీ 2019 ఎన్నికల తరువాత.. ఎక్కడ లెక్కలు తేడా వచ్చాయో కాని వైసీపీతో టచ్ మీ నాట్ అన్నట్లుగానే వ్యవహరిస్తూ వస్తున్నారు. అప్పట్లో సినిమా ఇండస్ట్రీ సమస్యల విషయంలోనూ ప్రభుత్వంతో ఆయన చర్చలు జరిపింది లేదు. అయితే మా అసోసియేషన్ ఎన్నికల్లో వైసీపీ మద్దతుతోనే మంచు విష్ణు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారన్నది ప్రత్యర్థి వర్గం ఆరోపణ..వైసీపీ అధికారంలోకి రాగానే.. మోహన్ బాబుకు టీటీడీ ఛైర్మన్ లేదా రాజ్యసభ ఇస్తారనే ప్రచారం సాగింది. ఆ తరువాత ఫిలిం డెవలప్ మెంట్ బోర్డు ఛైర్మన్ పదవి ఇస్తారనే వాదన వినిపించింది. అయితే ఎటువంటి పదవులూ దక్క లేదు. టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు తన విద్యాసంస్థకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలు చెల్లించలేదని మోహన్‌బాబు ధర్నాలు చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఫీజు రియంబెర్స్ మెంట్ పాత బకాయిలు పూర్తి స్థాయిలో విడుదల కాకపోయినా నోరు పెదపలేకపోయారు. అలా ఏ విధంగానూ అల్లుడు వరుసయ్యే జగన్ న్యాయం చేయకపోవడంతో గత ఎన్నికలలో ముందు నుండే వైసీపీ పార్టీ కార్యకలాపాలకు దూరమయ్యారు. సరిగ్గా చెప్పాలంటే వైసీపీతో ఆయన తెగతెంపులు చేసుకున్నారనే టాక్ నడుస్తూ వచ్చిందిప్రస్తుతం మోహన్ బాబు తన కుమారుడు మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ మూవీ కన్నప్ప నిర్మాణ పనులు చూసుకుంటున్నారు. మరోవైపు కుటుంబ విభేదాలు తారాస్థాయికి చేరి.. రెండు రాష్ట్రాలలో నమోదవుతున్న కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎన్నికల ముందు తన పేరు ఎవరు వాడుకోవద్దు అంటూ మోహన్ బాబు లేఖ విడుదల చేశారు. ఏదో తాను పిలుపు ఇస్తే బోల్డు ఓట్లు పడిపోతాయన్నట్లు ఆయన అలా లెటర్ రాయడం పలు విమర్శలకు దారి తీసింది.అయితే ఎన్నికల తర్వాత ఇప్పుడు ఉన్నట్టుండి సంక్రాంతి సందర్భంగా చంద్రబాబు, లోకేష్‌లతో కలిసి దిగిన ఫోటోలతో ఫ్లెక్సీలను, డిజిటల్ బోర్డులను తండ్రి కొడుకులు ఏర్పాటు చేయడం పొలిటికల్ సర్కిల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇక మరో కుమారుడు మంచు మనోజ్ అయితే నేరుగా నారావారిపల్లి కెళ్ళి చంద్రబాబు ఇంట్లో నారా లోకేష్‌ని కుటుంబ సమేతంగా కలిసి వచ్చారు. అయితే 2014 నుంచే మంచు మనోజ్ టీడీపీ నేతలతోను, నారా లోకేష్, జనసేన పార్టీతోను మంచి సంబంధాలనే కలిగి ఉన్నారు.గత ఎన్నికల సమయంలోనూ మోహన్ బాబు విష్ణు ఏ పార్టీకి మద్దతు ఇవ్వకుండా మౌనంగానే ఉండిపోయారు. ఆళ్లగడ్డ టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ చెల్లెలు మౌనికారెడ్డిని వివాహమాడిన మంచు మనోజ్ మాత్రం కూటమికి బహిరంగంగానే మద్దతు పలికారు. మంచు ఫ్యామిలీలో ఎవరి లెక్కలు ఎలా ఉన్నా.. ఇప్పటికే రకరకాల సమస్యలతో సతమతమవుతున్న మోహన్ బాబు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సరికొత్తగా రిలీజ్ చేసిన పొలిటికల్ పోస్టర్లు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయిఇటు కాలేజీ కార్యకలాపాలతో పాటు కన్నప్ప లాంటి భారీ బడ్జెట్ సినిమా రిలీజ్ కి సిద్ధమవుతున్న సమయంలో ప్రభుత్వం నుండి ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకూడదనే ఉద్దేశంతోనే తన పాత మిత్రుడు సీఎం చంద్రబాబు నాయుడ్ని ఆలింగనం చేసుకోవడానికి మోహన్‌బాబు పోస్టర్లు రిలీజ్ చేశారన్న టాక్ జోరుగా సాగుతోంది ? దాంతో వైసీపీతో ఇక తనకు సంబంధం లేదని ఆయన డైరెక్ట్‌గానే మెసేజ్ ఇచ్చారని అంటున్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లా పొలిటీషియన్లు ? నేరుగా టీడీపీలోకి చేరలేకపోయినా, ఫోటోలు, ఫ్లెక్సీల ద్వారా తాను టిడిపికి దగ్గరయ్యాను అనే సందేశాన్ని ఇవ్వడమే ఆయన ఉద్దేశమని చెప్తున్నారు మోహన్‌బాబు సన్నిహితులు.అయితే ఈ పోస్టర్లపై టీడీపీ నేతలు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. ఆయన పరిస్థితి బాగాలేదు కాబట్టే మళ్లీ చంద్రబాబుతో ఉన్న ఫోటోలను పెట్టుకున్నారని.. అయితే గతంలో ఆయన గతంలో చంద్రబాబు విషయంలో ఎలా వ్యవహరించారో, ఎంత పరుషంగా మాట్లాడారో మర్చిపోకూడదని సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్లు పోస్టులు పెడుతున్నారు. మరి చూడాలి పాత మిత్రుడి ఫ్లెక్సీల ఆహ్వానాన్ని టీడీపీ అధినేత ఎలా స్వీకరిస్తారో?

# ఆ బిజెపి ఎమ్మెల్యేకు ఏమైంది.. ఢిల్లీ పెద్దల ఆరా

**విశాఖపట్టణం :** ఏపీలో బిజెపి బలంగా ఉన్న ప్రాంతం విశాఖ. అక్కడ ఉత్తరాది రాష్ట్రాల వారు ఎక్కువగా ఉంటారు. కేంద్ర సంస్థలు అక్కడ ఎక్కువగా ఉండడంతో ఉత్తరాది వారు వచ్చి పని చేస్తుంటారు. అదే సమయంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉత్తరాంధ్రను అన్ని విధాల అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఉంది. మొన్నటికి మొన్న ప్రధాని మోదీ వచ్చి రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఇంత చేస్తున్నా దానిని ప్రచారం చేయడంలో బిజెపి నేతలు విఫలమవుతున్నారన్న విమర్శ ఉంది. అయితే ప్రచారం చేయడం లేదు సరి కదా.. అడ్డగోలుగా మాట్లాడి అడ్డంగా బుక్ అవుతున్నారు బిజెపి నేతలు. అసలే కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్యాకేజీ విషయంలో విశాఖ స్టీల్ కార్మికులు పెద్దగా సంతృప్తి గా లేరు. ఈ సమయంలో ఎంతో జాగ్రత్తగా మాట్లాడాలి. కానీ విశాఖకు చెందిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కార్మికులను ఉద్దేశించి మీకు దురాశ ఎక్కువ? కేంద్రం మంజూరు చేసిన ప్యాకేజీ నచ్చకుంటే ఉద్యోగాలకు రాజీనామా చేసి వెళ్లిపోండి అంటూ కామెంట్స్ చేయడంతో.. కార్మికులు మరింత ఆగ్రహానికి గురయ్యారు. అక్కడే ఉన్న కూటమి నేతలు సైతం ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు.ఇప్పుడు విష్ణుకుమార్ రాజు కామెంట్స్ విపక్షాలకు అస్త్రంగా మారాయి. ముఖ్యంగా వైసిపి నేరుగా విమర్శలు ఎక్కిపెడుతోంది. విష్ణు కుమార్ రాజు వ్యవహార శైలి వైసిపి పై అభ్యంతరకరంగా ఉంటుంది. ఈయనకు తెలుగుదేశం భావజాలం ఎక్కువ. గతంలో టిడిపి తో బిజెపి విభేదించిన సమయంలో సైతం.. తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా మాట్లాడేవారు. అయితే పొత్తు కుదరడంతో.. చంద్రబాబుతో ఉన్న సాన్నిహిత్యంతో విశాఖ ఉత్తర నియోజకవర్గ టికెట్ ను పొందగలిగారు. ఎమ్మెల్యే కావడంతో చంద్రబాబు తప్పకుండా తనకు మంత్రి పదవి ఇస్తారని భావించారు. ఇవ్వక పోయేసరికి కాస్త మనస్థాపానికి గురయ్యారు. అయితే ఇప్పుడు ఎక్కడపడితే అక్కడ అడ్డగోలుగా మాట్లాడుతూ పార్టీకి ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారు. విశాఖ ఘటనకు సంబంధించి స్టీల్ కార్మికులపై ఆయన చేసిన కామెంట్స్ ఢిల్లీ వరకు చేరినట్లు సమాచారం.మరోవైపు బిజెపి ఏపీ అధ్యక్ష స్థానాన్ని ఆశిస్తున్నారు విష్ణు కుమార్ రాజు. ఈ సమయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలి. కానీ ఆయన చాలా విషయాల్లో బ్లాస్ట్ అవుతున్నారు. వైసిపి పై విమర్శల వరకు ఓకే. కానీ ఇప్పుడు వ్యవస్థల విషయంలో మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తలు అవసరం. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు బిజెపి వైఖరి పై ఆగ్రహంగా ఉన్నారు. విశాఖలో రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు సరికొత్త ప్రాజెక్టులు, ఆపై విశాఖ స్టీల్ కు కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. దానిని సానుకూలంగా తీసుకొని ప్రజల మధ్యకు వెళ్లాలి తప్ప.. ఇలా ఓపెన్ కామెంట్స్ చేయడం, సవాల్ చేయడం విష్ణుకుమార్ రాజుకు తగదు. దీనిపై హై కమాండ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని ఆరా తీసినట్లు తెలుస్తోంది.విష్ణు కుమార్ రాజు ప్రస్తుతం బిజెపి శాసనసభ పక్ష నేతగా ఉన్నారు. వాస్తవానికి బిజెపిలో అత్యంత సీనియర్ కూడా ఆయన. 2014లో పొత్తులో భాగంగా విశాఖ నుంచి గెలిచారు విష్ణు కుమార్ రాజు. శాసనసభలో చంద్రబాబు పట్ల అత్యంత విధేయతగా ఉండేవారు. టిడిపికి అనుకూలమైన ప్రకటనలు చేసేవారు. 2019లో టిడిపిని బిజెపి విభేదించినా.. విష్ణు కుమార్ రాజు మాత్రం టిడిపి పై ఎటువంటి విమర్శలు చేసేవారు కాదు. పైగా అదేపనిగా వైసీపీని టార్గెట్ చేసేవారు. జగన్ పై వ్యక్తిగత విమర్శలు చేసేవారు. అయితే ఏది ఎలాగున్నా విష్ణు కుమార్ రాజు ఆశించినట్టుగా టిడిపి బిజెపి మధ్య పొత్తు కుదిరింది. రాజుగారు ఆశించినట్టే చంద్రబాబు సీఎం అయ్యారు. అయితే తన మంత్రి కోరిక మాత్రం తీరలేదు. పోనీ ఏపీ బీజేపీ చీఫ్ అవుతాం అనుకుంటున్న తరుణంలో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండడం ఆయనకే మైనస్.

# అమరావతి నిర్మాణంపై కూటమి ఫోకస్

**విజయవాడ :** అమరావతి రాజధాని నిర్మాణం పై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. కేంద్ర ప్రభుత్వం సైతం ప్రత్యేకంగా దృష్టి సారించింది. నిధుల విడుదలకు ముందుకు వచ్చింది. బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు తోపాటు ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంకు ద్వారా ఈ నిధులు అందించేందుకు నిర్ణయించింది. తొలి విడతగా మూడు వేల కోట్లు విడుదలకు ప్రపంచ బ్యాంకు అంగీకరిస్తూ లేఖ రాసింది. మరి కొద్ది రోజుల్లో పనుల ప్రారంభానికి అన్ని రకాల కసరత్తు చేస్తోంది కూటమి ప్రభుత్వం. సరిగ్గా ఇటువంటి సమయంలోనే హడ్కో ఇవాళ అమరావతి రాజధాని నిర్మాణానికి రుణం మంజూరు విషయమై కీలక నిర్ణయం తీసుకుంది. హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ( హడ్కో) ఈరోజు ముంబైలో సమావేశం అయింది. సంబంధిత బోర్డు సమావేశంలో అమరావతికి 11 వేల కోట్ల రూపాయల రుణం మంజూరు చేయాలని డిసైడ్ అయ్యింది. సంప్రదింపులు తర్వాత హడ్కో రుణం ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి నారాయణ ప్రకటించారు.అమరావతి రాజధాని నిర్మాణం ఎక్కడ నిలిచిపోయిందో.. అక్కడి నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇంకోవైపు భారీగా నిధులు సమకూరుతున్నాయి. ప్రపంచ బ్యాంకుతో పాటు ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ కేంద్ర ప్రభుత్వ గ్యారంటీతో 15 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు అంగీకరించాయి. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ప్రపంచ బ్యాంకు బృందం ప్రతినిధులు స్థానికంగా ఉన్న పరిస్థితులను అధ్యయనం చేశాయి. రుణం ఇచ్చేందుకు అంగీకారం తెలిపాయి. ప్రపంచ బ్యాంకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. మిగతా ఆర్థిక సంస్థలు సైతం సాయం ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి.గత అనుభవాల దృష్ట్యా.. వీలైనంత త్వరగా అమరావతి రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. కేంద్ర ప్రభుత్వం సైతం రోడ్డు, రైల్వే ప్రాజెక్టులను మంజూరు చేసింది. అమరావతి తో అనుసంధానిస్తూ కీలక ప్రాజెక్టుల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒకవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులతో పాటు.. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను సైతం పూర్తి చేయాలని నిర్ణయించింది. ఏకకాలంలో పనులు పూర్తి చేయడం ద్వారా వీలైనంత త్వరగా అమరావతి రాజధాని ఏపీ ప్రజలకు అందుబాటులోకి రానుంది.ప్రైవేటు సంస్థలు సైతం అమరావతిలోప్రైవేటు సంస్థల ఏర్పాటు సైతం చురుగ్గా చేపట్టాలని ప్రభుత్వం సంకల్పంతో ఉంది. గతంలో చాలా సంస్థలు తమ కార్యకలాపాలను మొదలు పెట్టేందుకు సిద్ధపడ్డాయి. కానీ అప్పట్లో వైసీపీ సర్కార్ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేయడంతో వెనక్కి తగ్గాయి. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని నిర్మాణ పనులకు అడుగులు పడుతున్నాయి. దీంతో సదరు సంస్థలు సైతం తమకు కేటాయించిన స్థలాల్లో నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధపడుతున్నాయి. మొత్తానికైతే అమరావతి రాజధానికి ఒక మహర్దశ వచ్చినట్టే.

### అమరావతి మినహా.. రిజిస్ట్రేషన్లు పెంపు

ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఛార్జీల పెంపుపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది.ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించిన విషయం తెలిసిందే. గ్రోత్ సెంటర్ల ఆధారంగా 0–20 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. ఛార్జీల పెంపుపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపై చర్చ జరుగుతుంది. జనవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయనే ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై రెవెన్యూ మంత్రి అనగాని స్పష్టత ఇస్తూ..ఫిబ్రవరి నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు అమలవుతాయని చెప్పారు. అమరావతి ప్రాంతంలో భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపై మినహాయింపు ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సమాచారం. భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ బుక్ విలువ మధ్య ఎక్కువ తేడా ఉందని ప్రభుత్వం గుర్తించింది. రిజిస్ట్రేషన్ బుక్ విలువ పెంచి రిజిస్ట్రేషన్ రేట్లు నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని సమాచారం.

వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్, ఇతర అవసరాల కోసం అభివృద్ధి చేసేందుకు నిబంధనలు సులభతరం చేయనున్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంచే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపుపై త్వరలో సీఎం చంద్రబాబు స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అధికారుల కసరత్తు పూర్తికాకపోతే ఛార్జీల పెంపు మరికొన్ని రోజులు ఆలస్యం అయ్యే ఛాన్స్ ఉంది. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో భూమి విలువ కంటే రిజిస్ట్రేషన్ విలువలో వ్యత్యాసాలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీటిని సరిచేయాలని నిర్ణయించింది.
ఇందులో మార్పుల కారణంగా భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెరిగే చోట సగటున 0 శాతం నుంచి 20 శాతం వరకు పెంపుదల ఉంటుంది. పలు ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గే అవకాశం కూడా ఉంది.

# యువత భవిష్యత్తును తీర్చిదిద్దటమే మంత్రి నారా లోకేష్ లక్ష్యం

**విజయవాడ :** గత ప్రభుత్వ ఆరాచక విధానాలను నిగ్గదీసి, ఎండగట్టి ప్రజలకు అండగా నిలిచి ప్రజా ప్రభుత్వ ఏర్పాటు లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కీలకపాత్ర పోషించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు, నిరుద్యోగులకి మంచి భవిష్యత్తు అందించేందుకు నిరంతరం మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్ ఎంపి కేశినేని చిన్ని కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపి కేశినేని శివనాథ్ కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. నాయకులకు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతికి రథసారథిగా అభివృద్ధిని పరుగులు పెట్టించడానికి ప్రతిక్షణం శ్రమిస్తున్న ప్రజాసేవకుడు లోకేష్ అంటూ కొనియాడారు. రాష్ట్రంలోని యువతకు అత్యున్న ఉపాధి అవకాశాలు అందించాలని ప్రపంచ స్థాయి కంపెనీలకు రాష్ట్రానికి రప్పించేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామ రాజు, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, మాజీ మేయర్ తాడి శకుంతల,టిడిపి సీనియర్ నాయకులు కోగంటి రామారావు,నరసింహాచౌదరి, తుమ్మాటి ప్రేమ్ నాథ్, జిల్లా మైనార్టీ సెల్ నాయకుడు కరీముల్లా, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సొలంకి రాజు, ఎన్.ఎస్.పి కమిటీ చైర్మన్ కోట వీరబాబు, పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అర్బన్ ఉపాధ్యక్షుడు దోమకొండ రవికుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ (దళితరత్న),అర్బన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఇర్ఫాన్, టిడిపి నాయకులు యెర్నేని వేదవ్యాస్, కాకు మల్లిఖార్జున యాదవ్, పూర్ల మోహన రావు, కొత్తపల్లి స్వరూప్ ఆనంద్ లతో పాటు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# తండ్రి సైఫ్ అలీ ఖాన్‌ను
# పరామర్శించిన సారా అలీ ఖాన్

దుండగుడి దాడిలో గాయపడ్డ బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో చేరగా.. ఆరు రోజుల చికిత్స అనంతరం మంగళవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడని తెలిసిందే. ఈ నేపథ్యంలో సైఫ్ అలీ ఖాన్ నివాసానికి కుటుంబ సభ్యులు ఒక్కక్కరిగా చేరుకుని పరామర్శిస్తున్నారు. తాజాగా బాలీవుడ్ నటి సారా అలీఖాన్ ముంబైలోని నివాసానికి చేరుకుని తన తండ్రి సైఫ్ అలీఖాన్‌ను పరామర్శించింది. దీనికి సంబంధించిన విజువల్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ అరెస్ట్ చేసిన పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. షెహజాద్ పోలీసులు ఇప్పటికే శనివారం అర్ధరాత్రి 2.50గంటలకు థానేలోని హిరానంది ప్రాంతంలో అరెస్టు చేసి విచారిస్తున్న విషయం తెలిసిందే. విచారణలో భాగంగా క్రైమ్‌సీన్ రీక్రియేషన్ కోసం నిందితుడిని సైఫ్ ఇంటి వద్దకు తీసుకెళ్లారు. నిందితుడి వేలిముద్రలను కూడా తీసుకున్నారు. డాక్టర్లు వారం పాటు పూర్తి బెడ్ రెస్ట్ తీసుకోవాలని సైఫ్ అలీఖాన్‌కు సూచించారు. ఈ నేపథ్యంలో సైఫ్ అలీఖాన్ ఇంటి వద్ద సెక్యూరిటీ కట్టుదిట్టం చేశారు. సైఫ్ అలీఖాన్ ఫ్యామిలీ భద్రత కోసం పాపులర్ బాలీవుడ్ యాక్టర్ రోనిత్ రాయ్ సెక్యూరిటీ ఏజెన్సీని కూడా నియమించుకుంది. రోనిత్ రాయ్ సైఫ్ అలీఖాన్ అపార్ట్‌మెంట్ వద్దకు చేరుకుని పర్సనల్‌గా భద్రతా చర్యలను పర్యవేక్షిస్తుంది. రోనిత్ రాయ్ ఏజెన్సీ ఇప్పటికే బాలీవుడ్ స్టార్ యాక్టర్లు అమితాబ్ బచ్చన్,



## నేను బ్లాక్ మనీ
# తీసుకోను..

**- నాదంతా వైట్ : విక్టరీ వెంకటేష్**



విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. మీనాక్షి చౌదరి ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. కేవలం 9 రోజుల్లోనే రూ.230 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో తాజాగా మూవీ టీం సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేసింది. ఇందులో దర్శకుడు అనిల్ రావిపూడితో పాటు నటుడు వెంకటేశ్ పాల్గొన్నారు. అయితే గత మూడు రోజులుగా టాలీవుడ్ ప్రముఖులపై ఐటీ రైడ్‌లు అవుతున్న నేపథ్యంలో ఒక రిపోర్టర్ వెంకటేశ్‌ని అడుగుతూ.. హీరోలు కనుక మొత్తం వైట్ మనీ తీసుకుంటే ఏ నిర్మాతకు బ్లాక్ ఇవ్వవలసిన అవసరం లేదు. దీనిపై మీరేం అంటారు అంటూ రిపోర్టర్ వెంకీని ప్రశ్నించగా.. వెంకీ మాట్లాడుతూ.. మిగత హీరోల గురించి నాకు తెలియదు. నాదాంతా ఫుల్ వైట్. నేను తీసుకొనేదే కొంత అది కూడా వైట్‌లోనే.. అది కూడా నా చేతికి రాదు. ఆఫీస్‌కు వెళు తుంది. అందులో నుంచి కూడా నా ఖర్చుల కోసం తీసుకుంటాను అంటూ వెంకటేశ్ చెప్పుకోచ్చాడు.

## నేను రిటైర్ కావడం
# సంతోషంగా ఉంది..

**- ఛావా మూవీ ఈవెంట్‌లో**
**రష్మిక మందన్నా షాకింగ్ కామెంట్స్**

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం ఛావా లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ మూవీ ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రష్మిక తనకు ఇంత ముఖ్యమైన పాత్ర పోషించే అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు తెలియజేసింది. అంతేకాదు తన పాత్ర ప్రాధాన్యత గురించి తెలియజేస్తూ.. ఫన్నీగా కామెంట్ చేసింది. ఈ అవకాశం ఒక గౌరవంగా భావిస్తున్నా. దక్షిణాది నుండి వచ్చిన ఓ అమ్మాయికి మహారాణిగా యేసుబాయి పాత్ర పోషించే అవకాశం రావడం నా జీవితంలో నేను కోరుకునే అత్యంత గౌరవప్రదమైన.. గొప్ప ప్రత్యేకత కలిగిన విషయం. %జప్త్రష్ఘుఝుఝు% తర్వాత నేను రిటైర్ కావడం సంతోషంగా ఉందని లక్ష్మణ్ సర్‌కు చెబుతున్నానంది రష్మిక మందన్నా అన్నారు.'నేను ఏడ్చే వ్యక్తిని కాదు, కానీ ఈ ట్రైలర్ నన్ను ఏడిపించేసింది. విక్కీ కౌశల్ దేవుడిలా కనిపిస్తున్నాడు.. అతను ఛావా.' అంటూ చెప్పుకొచ్చింది రష్మిక మందన్నా. ఇంతకీ రష్మిక మందన్నా కేవలం తన పాత్రనుద్దేశించి మాత్రమే ఇలా మాట్లాడిందా..? లేదంటే నిజంగా రిటైర్‌మెంట్ తీసుకుంటుందా..? అంటూ నెట్టింట తెగ చర్చ నడుస్తోంది.

ఛావా ఫిబ్రవరి 14న విడుదలవుతోంది.




## బ్యాక్ టు వర్క్.. వెబ్ సిరీస్
# షూట్‌లో సమంత



తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో ఒకరు సమంత సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. సమంత క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం యూఎస్ టూర్‌లో ఉన్న విషయం తెలిసిందే.యూఎస్‌లో తన వర్కవుట్ సెషన్‌తోపాటు ఇతర కార్యకలాపాల గురించి అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేసుకుంది. అయితే సామ్ తన లాంగ్ ట్రిప్ వెకేషన్ ముగించుకొని ఇండియాకు తిరిగొచ్చేసింది. బుధవారం చెన్నై, ముంబైలో జరిగిన ఈవెంట్స్‌లో పాల్గొన్నది. చెన్నైలోని సత్యభామ యూని వర్సిటీలో వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ కోసం చెన్నై సూపర్ చాంప్స్ జెర్సీని లాంచ్ చేసింది. ఈవెంట్ ముగిసిన తర్వాత ముంబైకి పయనమైంది.మళ్లీ చాలా కాలం తర్వాత తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయిం ది. ఇప్పుడీ అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ వుతున్నారు సామ్ అభిమానులు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు

# సినీ దర్శకుడు
# రమేశ్ కృష్ణ మిస్సింగ్

హైదరాబాద్‌లో మూవీ డైరెక్టర్ ఓం రమేశ్ కృష్ణ అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మియాపూర్‌లోని ఫ్రెండ్స్ కాలనీలో నివాసముంటున్న రమేశ్ కృష్ణ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు రమేశ్ కృష్ణ కోసం వెతికారు.ఎక్కడా కూడా ఆచూకీ లభించకపోవడంతో తన భర్త కనిపించడం లేదంటూ రమేశ్ కృష్ణ భార్య శ్రీదేవి మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేసింది. తన భర్త ఈ నెల 4న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొంది. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోలీసులు దర్యాప్తులో భాగంగా ఇండస్ట్రీలో రమేశ్ కృష్ణతో పని చేసిన వారిని, స్నేహితులను విచారిస్తున్నారు.



## సినిమా ఇండస్ట్రీ వదిలి
# వెళ్లిపోదామనుకున్నా..!

**- నిత్యా మేనన్ కామెంట్స్ వైరల్..!**



నిత్యా మేనన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. గతంలో వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న ఈ బ్యూటీ.. ప్రస్తుతం సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తూ వస్తున్నది. ఇటీవల జాతీయ ఉత్తమ నటి అవార్డును సైతం అందుకున్న విషయం తెలిసిందే. నిత్యా మేనన్‌కు భారీగా ఫ్యాన్స్ ఉన్నారు. సినీ ఇండస్ట్రీతో తనకు పేరు ప్రఖ్యాతలతో పాటు ఆస్తులు కూడబెట్టింది. అయితే, తనకు ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉండడం తనకు ఇష్టం లేదని ఓ ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేసింది.నిత్యా మేనన్ రవి మోహన్‌తో కలిసి కాదలిక్క నెరమిల్లై చిత్రంలో నటించింది. ఈ మూవీ ప్రమోషన్‌లో పాల్గొంటున్నది. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. తనకు సినిమా రంగం అంటే ఏమాత్రం ఇష్టం లేదంటూ బాంబు పేల్చింది. దాంతో అందరూ షాక్ అవుతున్నారు. తనకు మరో రంగం అవకాశం వస్తే ఇప్పటికప్పుడు వెళ్లిపోతానని చెప్పింది. తనకు సెలబ్రిటీలా కాకుండా సాధారణ జీవితాన్ని గడపడం ఇష్టమని చెప్పింది. తనకు ప్రయాణాలు చేయడం అంటే ఎక్కువగా మక్కువని.. అందుకే చిన్నప్పుడు పైలెట్ కావాలని కోరుకునేదాన్ని అని చెప్పింది. తాను చివరకు హీరోయిన్ అయ్యాయని.. ఓ నటిగా స్వేచ్ఛగా జీవించడాన్ని మరిచిపోయిటన్లు వాపోయింది.తనకు పార్కుల్లో నడవడం ఇష్టమని.. ఇప్పుడు అలా చేయలేకపోతున్నానని.. ఒక్కోసారి తనకు ఇదంతా అవసరమా? అనిపిస్తుందని చెప్పింది. జాతీయ అవార్డు రాక ముందు ఎక్కడికైనా వెళ్లిపోదామని భావించానని.. అదే సమయంలో జతీయ ఉత్తమ నటి అవార్డు వచ్చిందని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం నిత్యా మేనన్ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇదిలా ఉండగా నిత్యామేనన్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నది. తమిళంలో వరుస సినిమాలు చేస్తున్నది. చివరగా కొలాంబి మూవీలో నటించిన నిత్యా.. ఇడ్లీ కడై, డియర్ ఎక్సెస్‌తో పాటు వీజేఎస్ ఫిల్మ్‌లో హీరోయిన్‌గా నటిస్తున్నది. నిత్యా తెలుగులో చివరిసారిగా బీమ్లా నాయక్ చిత్రంలో కనిపించింది.

# ఘనంగా నవోదయ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 1989లో కేవలం ఎనిమిది మంది విద్యార్థులతో శ్రీనివాసనగర్ లో స్థాపించబడిన నవోదయ హై స్కూల్, నేడు తన 36వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటోంది. చిన్న ప్రారంభం నుంచి ఈ పాఠశాల, 2,800 మందికి పైగా విద్యార్థులతో ఉన్నతమైన విద్యాసంస్థగా ఎదిగి, విద్యారంగంలో అగ్రగామిగా నిలిచిందని గత మూడు దశాబ్దాలకు పైగా, ఈ పాఠశాల నిపుణత్వంతో కూడిన బోధన, బోర్డు పరీక్షల విజయాలు, పోటీ పరీక్షలలో మెరుగైన ప్రతిభ ద్వారా ఎంతో మందికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. ఈ వార్షికోత్సవం పాఠశాల విలువల తీరును ప్రతిబింబిస్తూ, సంప్రదాయాలను ఆధునికతతో కలపడం ద్వారా సరికొత్త శిఖరాలను అధిరోహించడాన్ని గుర్తు చేసుకున్నారు.తాజాగా పాఠశాల రోబోటిక్స్ వర్క్‌షాప్‌ను నిర్వహించి, విద్యార్థులను సాంకేతికత వైపు ఆకర్షించింది. ఇది మాత్రమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎస్ టి ఈ ఎం రంగాల్లో వారికి స్ఫూర్తిని కలిగిస్తుంది.విద్యలో అద్భుత ప్రగతి మాత్రమే కాకుండా, పాఠశాల ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళారంగాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ప్రత్యేక స్థానం కల్పిస్తోంది. వార్షికోత్సవ వేదిక ఈ విజయాలను ఆనందిస్తూ విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే వేదికగా నిలుస్తుంది.36 ఏళ్ల ఈ ప్రయాణం, విద్యార్థులను సమాజం పట్ల బాధ్యత గల వ్యక్తులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా, ముందుకు సాగుతోంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సమాజం అందించిన మద్దతుపై పాఠశాల తన కృతజ్ఞతలు తెలుపుతూ, మరింత మెరుగైన విజయాలను సాధించేందుకు ఆశతో ముందడుగు వేస్తోంది నవోదయ హై స్కూల్,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గిరి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, లక్ష్మీ, మాధురి, నవితా ,రేణుక, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్షన్ కింగ్స్ చైన్ మెన్ లేనా.?

**- దుండిగల్ లో కలెక్షన్లు దుమ్ము లేపుతున్న చైన్ మెన్లు**

**- కమిషనర్ కను సైగల్లోనే ఇదంతా నా.?**









**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న చైన్ మెన్ లు ప్రభుత్వ పనులను పక్కనపెట్టి మనీ మెయిన్ లా పనిచేస్తున్నారని ప్రజల్లో వినిపిస్తున్నాయి. భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు పెద్ద ఎత్తున అక్రమ బహుళ అంతస్తు నిర్మాణాల వద్ద అడ్డగోలుగా పైసలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ విధులు నిర్వహిస్తే తమకేమొస్తుంది అనుకున్నారేమో గాని ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని ప్రతి నెల లక్షల్లో అక్రమ సంపాదన అర్జిస్తున్నట్లు ప్రజల్లో పుకార్లు వినిపిస్తున్నాయి. మునుపెన్నడు లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతారాహిత్యంగా డబ్బులే ముఖ్యమైనట్లు వ్యవహరించడం మరింత వ్యతిరేకతకు ఆద్యం పోస్తుందని ప్రజలలో వినికిడి.

### అధికారుల ప్రమేయం లేకుండా చైన్ మెన్ లు ఈ పనులు చేయగలరా.?

దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ గా కల్వకుంట్ల సత్యనారాయణ వచ్చినప్పటి నుండి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరు సాగుతున్నాయని ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.
బహుళ అంతస్తులు నిర్మాణాలు నిర్మించే కంపెనీలు తప్పనిసరిగా కలవకుంట్ల సత్యనారాయణ ను కలిసి ముడుపులు ఇచ్చుకోవాల్సిందేనని పలువురు పేర్కొంటున్నారు. మున్సిపల్ కమిషనర్ కనుసైగల్లోనే మున్సిపాలిటీలో ఉండే అన్ని శాఖల అధికారులు పని చేస్తారనే విషయం స్పష్టం అవుతుంది. కమిషనర్ పేరు వాడుకుంటూ చైన్ మెన్లు అడ్డం పెట్టుకొని వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కేవలం నామ మాత్రమేనని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### ఫిర్యాదులు వస్తున్నాయంటూ బెదిరింపులు..

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల దగ్గర పెద్ద ఎత్తున టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ లు హడావిడిలు చేస్తున్నట్టు స్పష్టం అవుతుంది. అక్రమ నిర్మాణాలను అరికట్టాలనీ అధికారులకు ఫిర్యాదులు అందగా వాటిని అదునుగా తీసుకొని నిర్మాణదారులను సంప్రదించి మీ నిర్మాణాలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని భయభ్రాంతులకు గురిచేసి పెద్ద ఎత్తున వారి వద్ద నుండి డబ్బులు లాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే వీటి వెనుక టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా ఉన్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా చైన్ మెన్ ల ఆగడాలను అరికట్టే విధంగా కమిషనర్ చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలు ఆగ్రహానికి గురై అవకాశం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

### త్వరలో చర్యలు తీసుకుంటాం: టీపీవో సంజన

టి పి ఓ సంజన అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకుంటాము కూల్చివేత లకు వాహనం కూడా ఏర్పాటు అయ్యింది అని త్వరలో అక్రమ నిర్మాణా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# "ఆరోగ్య డైట్" తో సంపూర్ణ ఆరోగ్యం

**- జెడి లక్ష్మీనారాయణ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆహార విధానంతో దీర్ఘకాలిక వ్యాధులను సైతం తగ్గించుకోవచ్చని సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. ఈ విషయంలో ఆయుర్వేద వైద్యం హితోధికంగా దోహదపడుతుందన్నారు. నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఆరోగ్య డైట్" కార్పొరేట్ కార్యాలయంలో ఆయుర్ కల్పిట సిరప్ లోగోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో షుగరు, బీసీ, థైరాయిడ్, ఒబిసిటీ వంటి అనారోగ్య సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయన్నారు. వీటన్నింటిని మన ఆహార విధానాలతో నయం చేసుకోవచ్చున్నారు. ఈ పరిస్థితులలో "ఆహారం మాది ఆరోగ్యం మీది" అనే నినాదంతో 2017లో మొదలైనటువంటి ఈ ఆహార ఉద్యమం ఆరోగ్య డైట్ కౌంటర్ అందిస్తున్న ఆయుర్వేద వైద్యంతో మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. బి12, డి విటమిన్ సమస్యతో బాధపడుతున్న తాను ఈ ఆరోగ్య డైట్ ద్వారా మంచి ఫలితం పొందానని జెడి లక్ష్మీనారాయణ చెప్పారు. ఆరోగ్య డైట్ సృష్టికర్త లక్ష్మణ్ పూడి మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లో కూడా ఈ ఆహార విధానం దిగ్విజయంగా కొనసాగుతుందన్నారు. ఈ ఆహార విధానాన్ని జేడీ పాటిస్తున్నారని చెప్పారు. షుగర్, సొరియాసిస్, ఒబెసిటీ సమస్యలతో బాధపడే వారందరు ఆరోగ్య డైట్ ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చని అన్నారు

# మేడ్చల్ మున్సిపాలిటీ 12 వార్డులో ప్రజాపాలన



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ప్రజాపాలన లో భాగంగా మేడ్చల్ మున్సిపల్ 12వ వార్డ్ కౌన్సిలర్ బత్తు ల ప్రియాంక మధుకర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వార్డ్ సభ కార్యక్రమం లో మహాలక్ష్మి పథకం లబ్ది దారులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారులు నూతన రేషన్ కార్డు, దరఖాస్తు రైతు భరోసా దరఖాస్తు లా స్వీకారణ కార్యక్రమం లో నూతన లబ్ది దారుల దరఖాస్తు లు స్వీకరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ గౌడ్. పెంటయ్య. శివ ముదిరాజ్. సత్యనారాయణ. రజిత. తదితరులు మరియు కాలిని వాసులు భారీ గా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

**భూమిలేని నిరుపేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి**

# జాబ్ కార్డు నిబంధనలు ఎత్తివేయాలి

**బూడిద గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి**



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా భూమిలేని నిరుపేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించిందని ఇప్పుడు ఆగ మేఘాల మీద జాబ్ కార్డు 20 రోజుల పని దినాలు నిబంధనలు పెట్టి కూలీల సంఖ్యను కుదించి కష్టజీవులకు ఈ పథకం దూరం చేసే ప్రయత్నం చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు ప్రభుత్వం స్పందించి జాబ్ కార్డ్ నిబంధనలను ఎత్తివేసి భూమిలేని నిరుపేదలకు ఈ పథకం వర్తింపజేసి పేద కూలీలను ఆదుకోవాలని అలాగే అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, కూలీలు, ఉన్నారు.

# నూతనకల్ గ్రామసభలో రసా బసగా ప్రజా పాలన కార్యక్రమం



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో గందరగోళం నెలకొంది ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అర్హులు కాని వారి పేర్లను ప్రకటించడంతో అక్కడున్న గ్రామస్తులు ఒక్కసారిగా అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఇటు అధికారులకు మరియు గ్రామ ప్రజలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది అక్కడే ఉన్న పోలీసు వారు గ్రామస్తుల ను క్రమశిక్షణతో ఉండాలని ప్రజా పాలన కార్యక్రమాన్ని ముందుకు సాగడానికి సహకరించాలని పోలీసు వారు సూచించడం జరిగింది దీంతో గ్రామస్తులు ఇల్లు ఉన్నవారికి మళ్ళీ ఇల్లు ఎలా కేటాయిస్తారు అని అధికారులను ప్రశ్నించారు ఇందులో ఏదో రాజకీయ కోణం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు అర్హులైన పేదలకు మాత్రమే ఇల్లు పంపిణీ చేయాలని గ్రామస్తులు అధికారులని విన్నవించుకోవడం జరిగింది

# ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్**



**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** కంటోన్మెంట్ న్యూ బోయిన్ పల్లి నేతాజీ నగర్ లో ని సుభాష్ చంద్ర బోస్ 128 వ జయంతి వేడుకలు బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నేతాజీ సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి జంపన ప్రతాప్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి, చిన్నారులకు బిస్కెట్లు అందజేశారు .ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన జాతీయవాద నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, ఇండియన్ సివిల్ సర్వీసెస్ చేయాలనుకున్న స్వతంత్రం కోసం దానిని పక్కన పెట్టి యుద్ధానికి సిద్ధమయ్యారన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని స్థాపించి బ్రిటిష్ ప్రభుత్వానికి చుక్కలు చూపించి, ఆంగ్లేయుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన వీరుడు అని, యువత కు మార్గదర్శి అని జంపన ఆయన సేవలను స్మరించుకున్నారు .ఈకార్యక్రమంలో సిరాజ్, వర ప్రసాద్, పవన్, ముఖేష్ యాదవ్, నాగయ్య, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ ప్రభుత్వ ఫలాలు అందిస్తాం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్**




**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ప్రజాపాలన గ్రామసభ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ముందుగా లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించడం జరిగింది. దాని తర్వాత దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు పేర్లు చదివి వినిపించారు. పేర్లు రానివారు మా పేర్లు రాలేవంటూ ఆందోళనకు దిగారు 30 ఎకరాల ఆసామి కి వచ్చింది రేషన్ కార్డు మాకు రేషన్ కార్డు లేదు 10 సంవత్సరాల నుంచి నాకు ఇల్లు లేదు ఇల్లు ఇవ్వాలంటే ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా ఇప్పించాలని పలు రకాల అభ్యంతరల నందు వాడి వేడిగా సాగింది సభలో వేదిక మీద ఉన్నటువంటి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆ తరుణంలో గందరగోళం జరిగింది. దాన్ని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అధికారులు కలిగించుకొని వారిని శాంతి పజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్రాజ్ కల్పించుకొని నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందేలాగా రేషన్ కార్డులు మంజూరు చేస్తామంటూ హామీ ఇచ్చారు. దాంతో ప్రజలు శాంతించి సభ సజావుగా సాగే లాగా సహకరించారు. చదివి వినిపించిన పేర్లు దరఖాస్తుదారులు మాత్రమే, పేర్లు రానివారు గ్రామ కార్యదర్శి కి లేద ఎంపీడీవో కార్యాలయం లో దరఖాస్తులు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ నిరంతరం సాగుతుంది. కాబట్టి అందరూ సమాయనం పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డిపిఓ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్,ఏవో వెంకటేష్, ఎంపీడీవో బాలకృష్ణ, ఆర్ ఐ రాజేశ్వర్, ఏఈఓ లక్ష్మీ ప్రసన్న, కార్యదర్శి శ్రీనివాస్, విడిసి చైర్మన్ కుమ్మరి గుండయ్య, పుప్పల సుభాష్, అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశాన్ని తాకేలా అక్రమ నిర్మాణం

## చైన్ మెన్ కనుసైగల్లో నే జోరుగా అక్రమ నిర్మాణాలు

- భారీగా అవినీతి సొమ్మును సంపాదించుకుంటున్న చైన్ మెన్లు
- జిహెచ్ఎంసి ఆదాయమంతా మింగుతున్న వైనం
- అధికారులు సిబ్బంది కలిసి జిహెచ్ఎంసిని దోచుకుంటున్న పట్టిం ఏది.?



**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో ఇన్చార్జి ఏసిపి బాల శ్రీనివాస్ పూర్తిగా విఫలం చెందారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు టౌన్ ప్లానింగ్ అధికారులు డ్యూటీ చేస్తున్నారా.? అవినీతి చేస్తున్నారా.? అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. మధుర నగర్ లోని పక్కింటి నెంబర్ 11-3-267/7 నందు అక్రమ అంతస్తులతో ఓ భారీ అపార్ట్మెంట్ నిర్మాణం జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం నోటీసులు జారీచేసి కూల్చేవేతలు చేయకుండా భారీ స్థాయిలో సెటిల్మెంట్ చేసుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

చైన్ మెన్ లు విధుల పట్ల పూర్తి బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తుంది జిహెచ్ఎంసి కి రావలసిన ఆదాయాన్ని తమ జేబుల్లోకి నింపుకొంటూ కోట్లకు పడగలేత్తరన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ విధులు నిర్వహించే చైన్ మెన్ ఆంజనేయులు నోటీసులు జారీచేసి చర్యలు తీసుకోకుండా కాలక్షేపం చేస్తున్నారని ఉన్నత అధికారులు కూడా మేనేజ్ అయినారా.? అందుకే చర్యలు తీసుకోకుండా చోద్యం చూడడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రతి నిర్మాణం వద్ద ఆ నిర్మాణానికి సంబంధించిన పర్మిషన్ కాపీని జిరాక్స్ తీసి అంటించాలి కానీ ఈ పద్ధతినీ అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్లు ఎక్కడ అమలు పరచడం లేదు ఎందుకంటే అక్రమ నిర్మాణానికి సంబంధించిన వాస్తవాలు ప్రజలకు తెలిసిపోతాయని టౌన్ ప్లానింగ్ ఏసీపీలు సెక్షన్ ఆఫీసర్లు చైన్ మెన్లు ఏకమై లంచాలు రావని నిర్ణయించుకొని అలా చేయడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. జిహెచ్ఎంసి నియమ నిబంధనలో ఉన్న పద్ధతులను కూడా పాటించకుండా భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైన సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఏసిపి శ్రీనివాస్, జోనల్ కమిషనర్ రవికిరణ్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రాహుల్ గాంధీకి అస్వస్థత

- నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్న రాహుల్
- వైద్యుల సూచన మేరకు ప్రచారాన్ని రద్దు చేసుకున్నారన్న ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్
- రేపు ఎన్నికల ర్యాలీలో పాల్గొంటారని వెల్లడి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్య కారణాలతో ఆయన నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని కూడా రద్దు చేసుకున్నారు. ఢిల్లీలోని ముస్తఫాబాద్ లో రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే వైద్యుల సూచనల మేరకు రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. రేపు షెడ్యూల్ ప్రకారం మాదిపూర్ లో ఎన్నికల ర్యాలీ జరుగుతుందని చెప్పారు. భారీ బహిరంగసభలో ఆయన ప్రసంగించే అవకాశం ఉందని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని... ఒంటరిగానే పోటీ చేస్తున్నామని చెప్పారు. రిపబ్లిక్ డే తర్వాత రాహుల్, ప్రియాంక సహా ఇతర నేతలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తారని తెలిపారు.

# కమలం... ఎవరి పరం

**విజయవాడ (ప్రశ్న న్యూస్):** ఏపీ బీజేపీలో జిల్లా అధ్యక్షుల ఎంపిక పూర్తి కావడంతో రాష్ట్ర పార్టీ బాధ్యతలు ఎవరికి దక్కుతాయనే దానిపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. పురందేశ్వరి స్థానంలో మరొకరికి అవకాశం కల్పిస్తారని ప్రచారం జరుగుతున్నా ఆమెను కొనసాగించ అవకాశాలు లేకపోలేదని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.బీజేపీ అధ్యక్ష పీఠంపై కన్నేసిన వారిలో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి, ప్రస్తుతం ఏపీ క్యాబినెట్‌లో ఉన్న సత్యకుమార్ యాదవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం సుజనా చౌదరి కొన్ని రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన సుజనా చౌదరి విజయవాడ ఎంపీగా పోటీ చేయాలని భావించినా ఆయన చివరకు పశ్చిమ ఎమ్మెల్యే టిక్కెట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మంత్రి వర్గంలో కూడా చోటు దక్కలేదు. బీజేపీ తరపున సత్య కుమార్ యాదవ్‌కు క్యాబినెట్‌లో చోటు దక్కింది.ఏపీలో సొంతంగా ఎదిగేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ గత పదేళ్లుగా రకరకాల ప్రయోగాలు చేసింది. తొలుత కాపు సామాజిక వర్గాన్ని దరి చేర్చుకుంటే బీజేపీకి రాజకీయంగా కలిసి వస్తుందని ఆ పార్టీ భావించింది. అందులో భాగంగా సోము వీర్రాజు, కన్నా లక్ష్మీనారాయణలకు అధ్యక్ష బాధ్యతలు దక్కాయి. సామాజిక సమీకరణల్లో బీజేపీ ప్లాన్ పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో చివరకు పురందేశ్వరికి అధ్యక్ష బాధ్యతలు దక్కాయి.పురందేశ్వరి సారథ్యంలోనే సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. గత ఎన్నికల్లో టీడీపీతో బీజేపీ జట్టు కట్టడంలో పురందేశ్వరి ప్రయత్నాలు కొంత మేరకు ఉన్నాయి. ఆ తర్వాత టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి ఎన్నికల్లో పోటి చేయడం, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీలు ఘన విజయం సాధించడం తెలిసిందే. పురంధేశ్వరి తర్వాత ఆ పార్టీ అధ్యక్ష పగ్గాలు ఎవరికి దక్కుతాయనే చర్చ కొంత కాలంగా బీజేపీలో సాగుతోంది. ఈ క్రమంలో రెండ్రోజుల క్రితం అన్ని జిల్లాల్లో అధ్యక్ష ఎన్నికలు కొలిక్కి రావడంతో రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఎవరికి దక్కుతాయనే చర్చ మొదలైంది.ప్రస్తుతం పార్టీ అధ్యక్షురాలిగా ఉన్న పురందేశ్వరి 2023 జూలైలో ఈ బాధ్యతలు చేపట్టారు. నెలాఖరులోగా కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి ఉంటుంది. నెలాఖరులోగా ఏపీ కొత్త అధ్యక్షుడిని నియమిస్తారని ఆ పార్టీలో ప్రచారం జరుగుతోంది. పురంధేశ్వరిని కొనసాగిస్తారనే వాదనలు కూడా ఉన్నాయి. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, మంత్రి సత్యకుమార్ యాదవ్, డాక్టర్ పార్థసారధి, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌తో పాటు రేసులో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి పేరు కూడాఉంది.ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో నిమగ్నమైన ఉన్న ఆ పార్టీ అగ్రనేతలు కొత్త అధ్యక్షుడి నియామకంపై అభిప్రాయాలు తెలపాలని రాష్ట్ర పార్టీ నేతలకు సూచించినట్టు చెబుతున్నారు. ఈ క్రమంలో ఎవరికి వారు తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. సోము వీర్రాజు వంటి నేతలు కూడా ఢిల్లీలో తన ప్రయత్నాల్లో ఉన్నారు. ఏపీలో సొంతంగా ఎదగాలని కొన్నేళ్లుగా ప్రయత్నిస్తోన్న బీజేపీ ఈసారి ఎవరికి ఛాన్స్ ఇస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# కాసులు పెట్టు.. అక్రమ షెడ్డు కట్టు

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ షెడ్లు
- చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- నోటీసులు ఇచ్చి కూడా చర్యలు తీసుకోకుంటే ఎలా.?
- న్యాక్ ఇంజనీర్ బాధ్యతారాహిత్యంతో జోరుగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు






**నాచారం (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. చర్యలు తీసుకోవలసిన అధికారులు మౌనం వహిస్తూ చోద్యం చూడడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులను పక్కకు పెట్టి సిబ్బంది సెటిల్మెంట్లు చేసుకుంటూ అందిన కాడికి దండుకున్నారంటూ స్థానికుల ఆరోపణలు వినిపిస్తున్నాయి. మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఎక్కడ చూసిన అక్రమ అంతస్తులు, అక్రమ నిర్మాణాలు కనిపించడంతో స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. అసలు జిహెచ్ఎంసి అధికారులు డ్యూటీ చేస్తున్నారా.? లంచాలు తీసుకొని మౌనంగా ఉంటున్నారా.? అన్నదానిపై ఉన్నత అధికారులు సమాధానం చెప్పాలంటూ ప్రశ్నిస్తున్నారు. మల్లాపూర్ చౌరస్తా నుండి మణిక్ చంద్ వెళ్లే రహదారిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఒకపక్క రెసిడెన్షియల్ గా రెండు అంతస్తులకు అనుమతి తీసుకొని కమర్షియల్ నిర్మాణాలు, అక్రమ అంతస్తులు, స్టిల్ట్ లో దుకాణాలు వేస్తున్నారు. మరోపక్క ఏకంగా అక్రమ నిర్మాణదారుడు ఓ భారీ షెడ్ నిర్మాణం చేయడం జరుగుతుందని దీనిపై స్థానికులు ఫిర్యాదులు చేసిన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు రెండు నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయకపోవడం విడ్డూరంగా మారింది. మల్లాపూర్, నాచారం డివిజన్ పరిధిలో న్యాక్ ఇంజనీర్ గతంలో కూడా భారీగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించారని ఉన్నత అధికారులు ప్రశ్నిస్తే సరైన సమాధానాలు చెప్పకుండా వాళ్లకే ఎదురు మాట్లాడడం జరుగుతుందని అధికారులు సైతం ఆశ్చర్యానికి గురవుతున్నారు. న్యాక్ ఇంజనీర్ అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇస్తున్నారా.? ఇవ్వడం లేదా అన్నదానిపై ప్రశ్నిస్తే అసలు సమాధానాలు చెప్పారని ఫోన్ చేసిన ఎత్తరని బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్ల న్యాక్ ఇంజనీర్ తో జిహెచ్ఎంసి లో ఉన్నత అధికారులకు చెడ్డ పేరు రావడం వారు వ్యవహారం తలనొప్పిగా మారిందని సిబ్బంది ఇలా ఉండడంవల్ల జిహెచ్ఎంసి ఆదాయం పూర్తిగా తగ్గిపోతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధ్యతాయుతంగా విధులు నిర్వహించవలసిన న్యాక్ ఇంజనీర్ డ్యూటీ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోపాటు సరైన సమయానికి నోటీసులు కూడా జారీ చేయరని గతంలో ఇలాంటి ఆరోపణలు అనేకం ఉన్న డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైన మల్లాపూర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న అనేక అక్రమ నిర్మాణాలపై వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులు డిప్యూటీ కమిషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఏఐ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రీ స్కిల్లింగ్ అవసరం




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రపంచవ్యాప్తంగా ఏఐ ట్రాన్స్ ఫార్మేషన్ కారణంగా డేటా సైంటిస్టులు, ఏఐ ట్రైనర్లు, ఎథికల్ ఏఐ స్పెషలిస్టులకు డిమాండ్ ఏర్పడుతుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. గ్లోబల్ ఎకానమీస్ %ఌ% లేబర్ మార్కెట్లపై ఏఐ పరివర్తన ప్రభావం అనే అంశంపై దావోస్ ఆల్పైన్ గోల్డ్ హోటల్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి లోకేశ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వరల్డ్ ఎకనమిక్ ఫోరం వైట్ షీల్డ్ ఆర్థిక విభాగం మాజీ చీఫ్ జెన్నీఫర్ బ్లాంకే, గూగుల్ డైరక్టర్ (గవర్నమెంట్ ఎఫైర్స్) సెలిమ్ ఎడే సంధానకర్తలు వ్యవహరించారు. సమావేశంలో మంత్రి నారా లోకేశ్ ఏఐ గురించి ఆసక్తికరంగా ప్రసంగించారు. "మ్యానుఫ్యాక్చరింగ్, కస్టమర్ సర్వీస్, డేటా ప్రాసెసింగ్ వంటి రంగాల్లో 25 నుంచి 30 శాతం వరకు టాస్కులు ఆటోమేషన్ అవుతాయి. దీని ప్రభావం ఆయా రంగాల్లో పనిచేసే ఉద్యోగులపై ఉంటుంది. ఏఐ ట్రాన్స్ ఫార్మేషన్ నేపథ్యంలో రీ స్కిల్లింగ్ అవసరం. ఇందుకోసం ప్రభుత్వాలు, కార్పొరేట్లు కలసి పనిచేయాల్సి ఉంటుంది. భారత్ లో ఏఐ సంబంధిత వనరులకు జాతీయ ఏఐ పోర్టల్ రిపోజిటరీగా పనిచేస్తోంది. వ్యక్తులు, సంస్థలు ఏఐలో అవకాశాలను అన్వేషించడానికి ఈ పోర్టల్ సహాయపడుతుంది. డిజిటల్ ఇండియా మిషన్ ద్వారా నిర్వహిస్తున్న అక్షరాస్యత కార్యక్రమాలు భవిష్యత్ ఏఐ శిక్షణకు పునాదిగా నిలుస్తాయి. ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ వంటి జాతీయ-స్థాయి కార్యక్రమాలు, నాస్కామ్, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ సంయుక్త ప్రయత్నాలు ఏఐ, మెషీన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్‌లో నైపుణ్యం పెంపొందించడానికి దోహదపడతాయి. ఏపీలో ఏఐ విద్య అభివృద్ధికి గూగుల్ తో సహా ప్రముఖ సంస్థలతో కలసి పనిచేస్తాం. రాష్ట్రంలో తొలి ఏఐ స్కిల్స్ ల్యాబ్‌ని విజయనగరం జిల్లాలోని చీపురుపల్లిలో ఏర్పాటు చేశారు. చీపురుపల్లిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు 500 మంది విద్యార్థులు ఇందులో శిక్షణ పొందుతున్నారు. 'ఏఐ ఫర్ ఆల్' కార్యక్రమం కింద ఉపాధ్యాయులు కూడా శిక్షణ తీసుకున్నారు. భవిష్యత్ తరం ఏఐ నిపుణులు, పరిశోధకులు, అభ్యాసకులకు శిక్షణనిచ్చేందుకు ఏఐ విశ్వవిద్యాలయాన్ని స్థాపించబోతున్నాం" అని మంత్రి లోకేశ్ వివరించారు.

# ఫుట్ పాత్ అద్దెలు మున్సిపల్ సిబ్బందికా.?

## ఫుట్ పాత్ కబ్జాలలో చైన్ మెన్ లదే కీలక పాత్ర






సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) బేగంపేట సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ సిబ్బందికి అక్రమ నిర్మాణాలు సొమ్ము సరిపోతలేనట్లుంది అందుకోసమే ఫుట్ పాత్ లను కబ్జా చేసిన అక్రమ దుకాణాలను ఏర్పాటు తొలగించకుండా నెలవారి అద్దెలు మాట్లాడుకుని వసూలు చేసుకుంటున్నారన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కోట్లు ఖర్చుపెట్టి పాదాచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ లను కొంతమంది వ్యాపారాలు సొంత స్థలాలుగా ఏర్పాటు చేసుకొని అద్దెలకిచ్చుకుంటూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఫుట్ పాత్ కబ్జాలపై గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మున్సిపల్ అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యంపై హైకోర్టు మొట్టు కాయలు వేస్తే తప్ప పట్టించుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో కూడా తూతూ మంత్రంగా ఫుట్ పాత్ లను తొలగించి టౌన్ ప్లానింగ్ సిబ్బంది నెల నెల వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకోసమే ఫుట్ పాత్ వ్యాపారాలను పూర్తిగా తొలగించి రోడ్డుపై నడుస్తూ ప్రాణాలు పోతున్న పాదాచారులకు ఫుట్ పాత్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇక బేగంపేట సర్కిల్ పరిధి వ్యాపార ప్రాంతం కావడంతో ఫుట్ పాత్ లు కబ్జాకు గురై వ్యాపారం జోరుగా సాగుతోంది. ఈ వ్యాపారం వెనక మున్సిపల్ అధికారులకు, ఇతర ప్రభుత్వ శాఖ అధికారులకు మామూళ్ల వర్షం భారీగా వస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. పద్మారావు నగర్ లోని ఫుట్ పాత్ లపై వ్యాపారులు మున్సిపల్ సిబ్బందికి నెల నెల అద్దలు చెల్లిస్తారంటే ఆశ్చర్యం కలిగిస్తోంది కానీ ఇది వాస్తవం అందుకోసమే మున్సిపల్ సిబ్బంది వాటిని తొలగించకుండా కాపాడుకుంటూ వస్తుంటారు గతంలో ఫుట్ పాత్ కబ్జా చేసి ఏకంగా షాపింగ్ కాంప్లెక్స్ ముందు టీ స్టాల్ ఏర్పాటు చేసి సొమ్ము చేసుకుంటున్నారని ఫుట్ పాత్ లేకపోవడంతో పాదాచారులకు ఇబ్బంది కలుగుతుందని పలు పత్రికలో కథనాలు వస్తే డిప్యూటీ కమిషనర్ ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించాలని ఆదేశాలు జారీ చేయడంతో మున్సిపల్ సిబ్బంది పూర్తిగా తొలగించారు. కానీ అక్కడ విధులు నిర్వహించే చైన్ మెన్ జగదీష్ కొన్ని ఫుట్ పాత్ వ్యాపారాలను కాపాడడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఉన్నత అధికారుల ఆదేశాలను కూడా లెక్కచేయకుండా కొన్ని వ్యాపారులను కాపాడడం వెనక నెల నెల అద్దెలు వస్తున్నాయా.? అంటూ స్థానికులు విమర్శిస్తున్నారు. చైన్ మెన్లు చివరికి ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ కూడా ఇలా ఫుట్ పాత్ అద్దెలకు ఆశపడడం ఆయన విజ్ఞతకే తెలియాలి. డబ్బుల కోసం చైన్ మెన్ లు చివరికి ఇంత కింది స్థాయికి దిగిపోయారా.? అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో చైన్ మెన్లకు అక్రమ నిర్మాణాల నుండి లక్షలు వస్తు వాళ్లకు కొమ్ముకాస్తూ ఉంటారు అధికారులకు అక్రమ నిర్మాణదారులకు మధ్య ఏజెంట్లుగా పనిచేస్తూ వాళ్లతో ప్రైవేటు పార్టీలు సొమ్ము చేసుకోవడం ఇలా వాళ్లకి నచ్చిన విధంగా చైన్ మెన్ లు దండుకోవడం మొదలుపెట్టారు. మరి పద్మారావు నగర్ లో అనేక అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. దీని వెనుక చైన్ మెన్ ఎంత భారీ స్థాయిలో అమ్ముడుపోయారో ఉన్నత అధికారులకే తెలియాలి. ఏది ఏమైనా బేగంపేట సర్కిల్ పరిధిలో ఫుట్ పాత్ కబ్జాలను తొలగించడంలో అలాగే అక్రమ నిర్మాణాలను అడ్డుకట్ట వేయడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా విఫలం చెందారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588